
దర్శించండి - తరించండి
స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం
కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.
సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...
శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి
శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్
A/c No. 30178925930, IFSC No. SBIN0010105
మరిన్ని వివరాలకు : 08573-281112, 281747



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

Circulated Telangana & Andhra Pradesh States



CORPORATE COMMERCE™
College for Practical Exposure
MEC / CEC
B.Com / BBA
Coming soon @ Ameerpet
Beside Sarathi Studios

CA. China Masthan T
www corporatecommerce.in
94188 66666



సంపుటి : 24 | సంచిక : 49 | ది.19-4-2025 | విజయవాడ | శనివారం | పేజీలు : 8 | వెల : రూ.1/-


## సమాజ శాంతిని కమ్యూనిటీ పెద్దలు బాధ్యతగా తీసుకోవాలి

● హైకోర్టు చీఫ్ జస్టిస్ జస్టిస్ సుజోయ్ పాల్





**హైదరాబాద్, ఏప్రిల్ 18 (వార్తాప్రభ) :** సమాజంలో వ్యక్తులు, సమూహాల మధ్య వచ్చే వివాదాలను శాంతియుతంగా పరిష్కరించి శాంతియుతమైన సమాజాన్ని స్థాపించడానికి కమ్యూనిటీ పెద్దలు నడుం బిగించాలని తెలంగాణ రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుజోయ్ పాల్ పిలుపునిచ్చారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలకు సంబంధించి ఆయా జిల్లాల న్యాయ సేవ సంస్థలు గుర్తించిన కమ్యూనిటీ మీడియేటర్ల మూడు రోజుల శిక్షణ కార్యక్రమాలను చీఫ్ జస్టిస్ శుక్రవారం ఉదయం హనుమకొండలో ప్రారంభించారు. ఈ ఈ సందర్భంగా చీఫ్ జస్టిస్ ప్రసంగిస్తూ ఏ వివాదమైనా, ఒక వ్యక్తి మధ్యనో లేదా వ్యక్తి సమూహాల మధ్యనో ఏర్పడుతుందని, అయితే ఆ వ్యక్తి గాని సమూహం గాని ఏదో ఒక కమ్యూనిటీకి చెందిన వారై ఉంటారన్నారు. అటువంటి పరిస్థితిల్లో అదే కమ్యూనిటీ కి చెందిన పెద్దవారు వారికి నచ్చచెప్పినట్లయితే వివాదాలు సహృద్భావ వాతావరణంలో పరిష్కారమయ్యే అవకాశం ఉంటుందని, ఈ బృహత్తర ఆలోచన నుంచి ఉద్భవించినదే కమ్యూనిటీ మీడియేషన్ విధానమన్నారు. మొదటిసారిగా భారతదేశంలో కేరళ రాష్ట్రంలో ఈ విధానం విజయవంతం అయిందని, సమాజంలోని కమ్యూనిటీ పెద్దలు కోర్టుల దాకా రాకుండా వేల సంఖ్యలో వివాదాలను పరిష్కరించారన్నారు. ఆ తరువాత ఈ విధానం మధ్యప్రదేశ్ రాష్ట్రానికి చేరి అక్కడ కూడా విజయవంతమైందన్నారు. అయితే 2023వ సంవత్సరంలో వచ్చిన మీడియేషన్ చట్టం ఈ విధానానికి చట్టబద్ధత కల్పించిందని ఆయన అన్నారు. ముఖ్యంగా గత కొన్ని దశాబ్దాలుగా భార్యాభర్తల మధ్య తగాదాలు మరియు తల్లిదండ్రులు పిల్లల మధ్య తగాదాలు సమాజంలో పెరిగిపోతున్నాయని వీటికి చక్కటి పరిష్కారం కమ్యూనిటీ మీడియేషన్ అని జస్టిస్ సుజోయ్ పాల్ అన్నారు. ఉమ్మడి కుటుంబ వ్యవస్థ విచ్ఛిన్నం కావడం, ఇంటిలో సర్ది చెప్పే పెద్దలు లేకపోవడం భార్యాభర్తల మధ్య ఈగోలు వారి మధ్య వివాదాలకు ఎక్కువగా కారణం అవుతున్నాయని వీటిని సమాజ కమ్యూనిటీ పెద్దలు పరిష్కరించాల్సిన అవసరం ఉందన్నారు. న్యాయస్థానాలలోకేసులు ఉంటే, ఇరుపక్షాలలో ఒకరు గెలిస్తే మరొకరు పైకోర్టుకు వెళ్తారని కానీ కమ్యూనిటీ మీడియేషన్ విధానంలో వివాదం పరిష్కారమైతే వ్యక్తులే కాకుండా కుటుంబాలు కూడా సంతోషంగా ఉంటాయని ఇటువంటి గురుతర బాధ్యతను పెద్దలు తమ భుజస్కంధాల మీద వేసుకోవాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మధ్యప్రదేశ్లోని గ్వాలియర్ లో ఒక విశ్రాంత వైస్ ఛాన్సలర్ కమ్యూనిటీ మీడియేటర్ గా సాధించిన విజయాలను వివరించారు. కలహిస్తున్న భార్య భర్తలకు ఒక తండ్రి లాగా తాత లాగ నచ్చచెప్పి వారిని కలిపినట్లు ఆయన చెప్పారన్నారు. రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సిహెచ్ పంచాక్షరి మాట్లాడుతూ నిజామాబాద్ కామారెడ్డి హైదరాబాద్ లో ఈ కమ్యూనిటీ మీడియేషన్ వాలంటీర్లు విజయవంతంగా పనిచేస్తున్నారని ప్రశంసించారు. గత ఏప్రిల్ ఏడవ తారీకున కామారెడ్డి లో ఒకేసారి 12 కమ్యూనిటీ మీడియేషన్ సెంటర్లను ఏర్పాటు చేసినట్లు ఆయన ప్రకటించారు. కార్యక్రమంలో వరంగల్ హనుమకొండ జిల్లాల ప్రధాన న్యాయమూర్తులు బి వి నిర్మల గీతాంబ, సిహెచ్ రమేష్ బాబు ఇతర జిల్లాల న్యాయమూర్తులు, వరంగల్ హనుమకొండ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శులు ఎం సాయి కుమార్, క్షమా దేశ్ పాండే తదితరులు పాల్గొన్నారు.

## ఇళ్ళు లేని ప్రతీ పేదవారికి ఇళ్ళు కట్టించటమే ప్రభుత్వ లక్ష్యం

● గృహనిర్మాణ శాఖమంత్రి పార్ధ సారధి



**విజయవాడ,ఏప్రిల్ 18 (వార్తాప్రభ) :** రాష్ట్రం లో ప్రతీ పేద వాడికి అన్నీ సౌకర్యాలుతో ఇళ్ళు నిర్మించటమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన ఉద్దేశ్యమని రాష్ట్ర గృహ నిర్మాణం,సమాచార పౌర సంబందాల శాఖ మంత్రి కొలుసు పార్ధసారధి అన్నారు.రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మేనేజింగ్ డైరెక్టర్ గా నియమితులైన ఎం.శివప్రసాద్ శుక్రవారం విజయవాడ లోని మంత్రి క్యాంపు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి,పుష్పగుచ్చం అంద చేసి మంత్రి కి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియచేసారు.ఈ సందర్భంగా మంత్రి గృహనిర్మాణ శాఖలోని పలు అభివృద్ధి కార్యక్రమాల పై మేనేజింగ్ డైక్టర్ తో చర్చించి దిశా నిర్దేశం చేసేరు.జూన్ నాటికి నిర్దేశించిన ఇళ్ల నిర్మాణల పురోగతని శివప్రసాద్ మంత్రికి వివరించారు.రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఇళ్ళు నిర్మాణాలు పూర్తి చేయడానికి అధికారులంతా కృషి చేస్తున్నారని,గృహనిర్మాణ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజేయ్ జైన్ ప్రతీ రోజు జిల్లా కలెక్టర్లు తోనూ ఇతర అధికారులు తోనూ నిత్యం సిమిక్షితున్నారని,జిల్లాలోని సంభందిత అధికారులు ఆంతా ఇళ్ల నిర్మాణల పై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారని మంత్రికి వివరించారు.గృహ నిర్మాణ శాఖ పనితీరు పట్ల మంత్రి సంతృప్తి వ్యక్తం చేసారు.ఘనంగా జన్మదిన వేడుకులు

**ఘనంగా మంత్రి కొలుసు జన్మ దిన వేడుకులు..** మంత్రి కొలుసు.పార్ధ సారధి జన్మ దిన వేడుకులు ఘనంగా జరిగాయి.హైదరాబాద్ నుంచి గన్నవరం విమానాశ్రాయానికి వచ్చిన మంత్రికి ఘన స్వాగతం లభించింది.ఉమ్మడి కృష్ణా జిల్లాలు,పశ్చిమ గోదావరి జిల్లాల నాయుకులు,అధికారులు,కార్యకర్తలు,వివిధ వర్గాల ప్రజలు మేళా తాళటుతో మంత్రికి ఘన స్వాగతం పలికారు. ప్రముఖులు శుభాకాంక్షలు తెలిపారు. విదేశీ పర్యటనలో ఉన్న రాష్ట్ర ముఖ్య మంత్రి నారా.చంద్రబాబు నాయుడు,రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా.లోకేష్, లతో పాటు రాష్ట్ర మంత్రులు,పార్లమెంటు సభ్యులు,రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కావేటి విజయానంద్,ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజేయ్ జైన్,రాష్ట్ర సమాచార డైరెక్టర్ హిమాన్ష్ శుక్ల శాసన మండలి సభ్యులు,శాసన సభ్యులు,పార్టీ నాయకులు తదితరులు భారీగా తరలి వచ్చి మంత్రి కి అభినందనలు తెలియచేశారు

## ఏపీ రాజ్యసభ రేసులో అన్నామలై..?



**అమరావతి,ఏప్రిల్ 18 (వార్తాప్రభ) :** ఏపీలో బీజేపీకి కేటాయించిన రాజ్యసభ స్థానం నుంచి పెద్దల సభలో అడుగుపెట్టే అదృష్టవంతుడు ఎవరా అని చర్చ జరుగుతోంది. వైసీపీ మాజీ నేత విజయసాయిరెడ్డి రాజీనామా చేసిన రాజ్యసభ స్థానానికి త్వరలో ఉప ఎన్నిక జరగనున్న విషయం తెలిసిందే. ఇప్పటికే షెడ్యూల్ విడుదల కావడం, ఈ స్థానాన్ని బీజేపీకి వదిలేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్ణయించడంతో రాజ్యసభ లక్కీఛాన్స్ ఎవరికన్న చర్చ మొదలైంది. ఏపీ బీజేపీ నుంచి పెద్దల సభలో అడుగుపెట్టే ఆలోచనలో ఉన్న నేతలు ఒకరిద్దరు ఉండగా, ఎక్కువ మంది ఇతర రాష్ట్రాల నేతల పేర్లే వినిపిస్తుండటంతో కమలనాథుల నిర్ణయం ఎలా ఉంటుందనే ఆసక్తి పెంచుతోంది.రాష్ట్రంలో టీడీపీ, జనసేనతో కూటమి కట్టడంతో బీజేపీ నేతలు పదవులు పండగ చేసుకుంటున్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో 8 మంది ఎమ్మెల్యేలు అయ్యే అవకాశం దక్కించుకోగా, ముగ్గురు ఎంపీలుగా గెలిచారు. ఇక తెలంగాణకు చెందిన బీసీ నేత ఆర్ క్రిష్ణయ్య కు బీజేపీ కోటలో రాజ్యసభ సీటు దక్కింది. అయితే ఇప్పుడు విజయసాయిరెడ్డి రాజీనామా చేసిన స్థానం కూడా బీజేపీకి కేటాయించడంతో ఆ పదవికి ఎవరిని ఎంపిక చేస్తారనేది సస్పెన్స్ గా మారింది.ప్రస్తుతం ఏపీ బీజేపీలో రాజ్యసభ స్థానానికి ఎంపికయ్యే చాన్స్ కొద్దిమందికే ఉందన్న టాక్ వినిపిస్తోంది. ప్రధానంగా మాజీ ఎమ్మెల్సీ మాధవ్ తోపాటు మాజీ రాజ్యసభ సభ్యులు జీవీఎల్ నరసింహరావు, పార్టీ ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్ రెడ్డి, అధికార ప్రతినిధి పాతూరి నాగభూషణం వంటి కొద్ది మంది మాత్రమే ఎమ్మెల్యే, ఎంపీ స్థాయి నేతలుగా ఉన్నారు. రాష్ట్రవ్యాప్తంగా కేడర్ ఉన్నా, వారిలో సీనియర్లుగా, ఎంపీ, ఎమ్మెల్యే స్థాయి పదవులను చేపట్టే అనుభవం ఉన్న వారు పెద్దగా కనిపించడం లేదని టాక్ వినిపిస్తోంది. దీంతో రాజ్యసభ స్థానాన్ని ఆశిస్తున్న ఇతర రాష్ట్రాల వారికి అవకాశం ఇవ్వాలని బీజేపీ నేతలు ఆలోచిస్తున్నట్లు చెబుతున్నారు. అయితే విజయసాయిరెడ్డి రాజీనామా చేసిన స్థానాన్ని మళ్లీ ఆయనకే కేటాయించే అవకాశాలు ఉన్నాయనే ప్రచారం కూడా ఓ వైపు జరుగుతున్నా, అది ప్రస్తుతానికి సాధ్యం కాకపోవచ్చనే విశ్లేషణలే ఎక్కువగా ఉన్నాయి. ఇదే సమయంలో త్వరలో కేంద్ర మంత్రివర్గం విస్తరణ ఉండే అవకాశం ఉన్నందున, కేంద్ర మంత్రివర్గంలో చేరే ఇతర రాష్ట్రాల నాయకులకు ఏపీ నుంచి చాన్స్ ఇచ్చే అవకాశాలు ఉన్నాయని చెబ్బుతున్నారు. 2014-19లో టీడీపీ, బీజేపీ మధ్య పొత్తు ఉన్నప్పుడు కేంద్ర మంత్రి సురేశ్ ప్రభుకు ఏపీ నుంచి అవకాశం కల్పించారు. ఇప్పుడు కూడా ఓ కీలక నేతకు అవకాశం ఇచ్చే పరిస్థితి ఉందంటున్నారు. ప్రధానంగా తమిళనాడు బీజేపీ మాజీ అధ్యక్షుడు, ఐపీఎస్ ఉద్యోగాన్ని వదులుకున్న అన్నామలైని కేంద్ర మంత్రిగా తీసుకునే అవకాశాలు ఉన్నాయనే ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలో ఏపీ నుంచి అన్నామలై పేరు రాజ్యసభకు పరిశీలించవచ్చని అంటున్నారు.

## విపత్తు సమయాల్లో ఫైర్ సిబ్బంది సేవలు అమోఘం

● ట్రెండ్ సెట్ మాల్ లో ఫైర్ సిబ్బంది మాక్ డ్రిల్ నిర్వహణ ● ఫైర్ విభాగంలో అవసరమైన కొత్త వాహనాలు కొనుగోలు చేశాం ● కొత్త టెక్నాలజీ ద్వారా ఫైర్ ప్రమాదాలు నివారణకు చర్యలు ● వంగలపూడి అనిత, హోమ్ శాఖ మంత్రి




**విజయవాడ,ఏప్రిల్ 18 (వార్తాప్రభ) :** అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తు స్పందన మరియు అగ్నిమాపక సేవల శాఖ ఆధ్వర్యంలో ట్రెండ్ సెట్ మాల్ లో శుక్రవారం మాకు డ్రిల్ నిర్వహించారు.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా రాష్ట్ర హోమ్ శాఖ మంత్రి వంగలపూడి అనిత హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ రాష్ట్రాన్ని అగ్ని ప్రమాద రహితంగా మార్చడమే లక్ష్యం గా పెట్టుకున్నామన్నారు. అందులో భాగంగా మాల్స్ లో అనుకోని రీతిలో అగ్ని ప్రమాదాలు సంబవిస్తే ఏ విధమైన చర్యలు తీసుకోవాలనే విషయంపై ఫైర్ సిబ్బంది ఆధ్వర్యంలో ఈ రోజు మాక్ డ్రిల్ నిర్వహించటం జరిగిందన్నారు. అనుకోని అగ్ని ప్రమాదాలు జరిగితే ఎలా వ్యవహరించాలనే విషయంపై ప్రజల్లో అవగాహన కల్పించటానికే ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఏప్రిల్ 14 నుంచి 20 వరకు దేశవ్యాప్తంగా అగ్నిమాపక వారోత్సవాలు జరుగుతుంటాయన్నారు. ఇందుకు కారణం 1944 ఏప్రిల్ 14 న ముంబాయి ఓడరేవులో అతిపెద్ద అగ్ని ప్రమాదం జరిగిందన్నారు. అందులో 66 మంది అగ్నిమాపక సిబ్బంది చనిపోవటం, 87 మంది సిబ్బంది గాయాలపాలవటం జరిగిందన్నారు. అమరవీరుల జ్ఞాపకార్ధంగా ఈ వారోత్సవాలు జరుపుకుంటున్నారన్నారు. వారం రోజులపాటు అగ్ని ప్రమాదాలపై వివిధ కార్యక్రమాలు ఫైర్ సిబ్బంది నిర్వహిస్తున్నారన్నారు. 2025 కి అగ్ని సురక్షిత భారతదేశం తయారు కావాలనే ముఖ్య సందేశంతో ఈ వారోత్సవాలు నిర్వహిస్తున్నామన్నారు. అగ్ని మాపక సిబ్బంది సేవలు ఎనలేనివని, ఎక్కడ అగ్ని ప్రమాదం జరిగినా అగ్నిమాపక సిబ్బంది తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ముందు వరుసలో ఉంటూ ప్రజల ఆస్తులను, ప్రాణాలను కాపాడతారన్నారు. విజయవాడ వరద సమయంలో 2 వేల ఇళ్లను ఫైర్ సిబ్బంది 150 ఫైర్ ఇంజన్లతో ఇళ్లను, రోడ్లను శుభ్రం చేశారన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక ఫైర్ విభాగం ఆధునికీకరణకు రూ. 250 కోట్లు కేటాయించామన్నారు. మాల్స్ సహా ఎత్తైన ప్రదేశాల్లో అగ్ని ప్రమాదాల నివారణకు అధునాతన వాహనాలు కొనుగోలు చేశామన్నారు.. జపాన్ నుంచి 3 వాహనాలు కొనుగోలు చేశామన్నారు. అందులో విజయవాడలో రూ. 10 కోట్ల తో అధునాతన టర్న్ టేబుల్ వ్యాన్, వైజాగ్ లో రూ. 20 కోట్లతో ఒక వాహనం, అదేవిధంగా తిరుపతిలో ఒక వాహనం కొనుగోలు చేశామన్నారు. ఈ వాహనాలు 55 మీటర్ల ఎత్తు వరకు తమ సేవలను అందించనున్నాయన్నారు. ఫైర్ విభాగంలో అవసరమైన 190 కొత్త వాహనాలు కొనుగోలు చేశామన్నారు. టెక్నాలజీ వినియోగించి ఫైర్ ప్రమాదాలు నివారణకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఫైర్ విభాగంలో సిబ్బంది కొరత ను అధిగమించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఫైర్ స్టేషన్స్ లేని చోట కొత్త వాటిని ఏర్పాటు చేస్తామన్నారు. మాక్ డ్రిల్ లో భాగంగా ప్రదర్శించిన సిలిండర్ ఫైర్ డెమో బాగా చూపించారన్నారు. ఇటీవల అనకాపల్లి జిల్లాలో జరిగిన బాణా సంచా పేలుడులో ఫైర్ సిబ్బంది సేవలు అనిర్వచనీయమన్నారు. రాష్ట్రంలో పెద్ద నగరాల్లో అగ్ని ప్రమాదాలపై సేఫ్టీ ప్రికాషనరీపై అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. విజయవాడ తూర్పు శాసనసభ్యులు గద్దె రామ్మోహన్ రావు మాట్లాడుతూ అగ్ని ప్రమాదం జరిగితే ప్రతి ఒక్కరూ పానిక్ అవుతారన్నారు. అలా పానిక్ కాకుండా గ్యాస్ ప్రమాదం జరిగితే ఎలా నియంత్రించాలో చాలా బాగా డెమో చేసి ఫైర్ సిబ్బంది చూపించారన్నారు.

## ఆన్‌లైన్ విచారణలో అరుపులు, కేకలు

● వంశీ బెయిల్ పిటిషన్ విచారణ వాయిదా

**అమరావతి,ఏప్రిల్ 18 (వార్తాప్రభ) :** కేసులతో సంబంధం లేని కొందరు హైకోర్టు ఆన్‌లైన్ విచారణకు హాజరై అవరోధం కలిగించడంపై ధర్మాసనం ఆరా తీసింది. ఆన్‌లైన్ విచారణకు హాజరై పెద్దగా అరుస్తూ కోర్టు ప్రక్రియకు ఆటంకం కలిగించిన వాళ్లపై ఆరా తీసి చర్యలు తీసుకోవాలని రిజిస్ట్రీకి ఆదేశాలు జారీ చేసింది. అరుపులు, కేకలు పెద్దగా వినిపించడంతో మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ బెయిల్ పిటిషన్ విచారణను ఈ నెల 23కి వాయిదా వేస్తున్నట్లు జస్టిస్ తల్లాప్రగడ మల్లికార్జునరావు గురువారం ప్రకటించారు. గన్నవరం టిడిపి కార్యాలయంపై దాడి కేసులో ఫిర్యాదుదారు సత్యవర్ధన్‌ను వల్లభనేని వంశీ తదితరులు కులంపేరుతో దూషించారంటూ ఎస్‌సి, ఎస్‌టి కేసు నమోదు అయ్యింది. ట్రయల్ కోర్టు బెయిల్ నిరాకరించడంతో వంశీ హైకోర్టును ఆశ్రయించారు. అయితే విచారణ సమయంలో ఆన్‌లైన్‌లోకి వచ్చిన కొందరు అరుపులు, కేకలు వేయడంతో విచారణను వాయిదా వేసింది.

## "ఆంధ్రా టు ఆంధ్రా వయా తెలంగాణ" గళమెత్తిన మరో ఎమ్మెల్యే



**విశాఖపట్నం, ఏప్రిల్ 18 (వార్తాప్రభ) :** విశాఖ నుంచి విమాన సర్వీసులు రద్దుపై మరో ఎమ్మెల్యే నిరసన వ్యక్తం చేశారు. రెండు రోజుల క్రితం టీడీపీ ఎమ్మెల్యే గంటా తన ఎక్స్ ఖాతాలో "ఆంధ్రా టు ఆంధ్రా వయా తెలంగాణ" అంటూ చేసిన పోస్టు రచ్చ రచ్చగా మారిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆయనకు మద్దుతుగా బీజేపీ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు సైతం విమాన సర్వీసుల రద్దుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వంపై రాష్ట్రంలోని ఎన్డీఏ ఎమ్మెల్యేలు విమర్శలు గుప్పించడం తీవ్ర చర్చకు దారితీస్తోంది.ఏపీ ఆర్థిక, పారిశ్రామిక రాజధానిగా చెప్పే విశాఖ నుంచి రాజధాని అమరావతికి విమాన సర్వీసులు లేకపోవడంపై తీవ్రవిమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఇదే విషయాన్ని ఎత్తిచూపుతూ రెండు రోజుల క్రితం టీడీపీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి గంటా ట్వీట్ చేయగా, ఆయనకు పార్టీ అధిష్ఠానం క్లాసు తీసుకుందని వార్తలు వచ్చాయి. ప్రభుత్వం మనది, ఏవియేషన్ మినిస్టర్ మనోడు ఉన్నప్పుడు సీనియర్లు ఇలా మాట్లాడవచ్చా? అంటూ గంటాను టీడీపీ అధిష్టానం ప్రశ్నించినట్లు వార్తలు వచ్చాయి. అయితే ఇప్పుడు ఆయనకు తోడుగా బీజేపీ ఎమ్మెల్యే, ఆ పార్టీ శాసనసభా పక్ష నేత విష్ణుకుమార్ రాజు కూడా తన గళాన్ని విప్పారు.విశాఖ నుంచి రాజధానికి ఎయిర్ కనెక్టవిటీ లేకపోవడంతో చాలా ఇబ్బంది ఎదురవుతోందని విష్ణుకుమార్ రాజు తాజాగా ఆవేదన వ్యక్తం చేశారు. బయటకు చెప్పడం లేదు కానీ, విజయవాడకు విమాన సర్వీసులు రద్దుచేయడం వల్ల పారిశ్రామిక, వ్యాపార వర్గాల వారు కూడా ఇబ్బందులు పడుతున్నట్లు ఎమ్మెల్యే విష్ణు వ్యాఖ్యానించారు. దీంతో కూటమి ప్రభుత్వంపై ఒత్తిడి ఎక్కువవుతోందని అంటున్నారు. విశాఖ-విజయవాడ మధ్య ఆక్యుపెన్సీ ఉన్నప్పటికీ సర్వీసులను రద్దు చేయడం, అందుకు కేంద్ర పౌర విమానయానశాఖ అనుమతించడం తప్పని వ్యాఖ్యానిస్తున్నారు. ఇదే సమయంలో కేంద్ర పౌరవిమానయాన శాఖ చూస్తున్న కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు ఈ ప్రాంతానికి చెందిన వారు కావడంతో మరిన్ని విమర్శలు ఎక్కువవుతున్నాయి. ఇప్పటికైనా ఈ సమస్యపై ముఖ్యమంత్రి చంద్రబాబు జోక్యం చేసుకుని విమానాలను పునరుద్ధరించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ వినిపిస్తోంది.


### జిల్లా నీటి యాజమాన్య సంస్థ – కృష్ణా జిల్లా, మచిలీపట్నం

**టెండరు నోటీసు**

జిల్లా నీటి యాజమాన్య సంస్థ – కృష్ణా జిల్లా, మచిలీపట్నం పరిధిలోని మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నందు మండలాలలో వినియోగించుటకు ఈ దిగువ పేర్కొన్న మెటీరియల్ ప్రింట్ చేసి సరఫరా చేయు నిమిత్తం టెండరు నోటీసు జారీ చేయడమైనది. మస్టర్ షీట్స్ : 23,29,000, ఎం.బుక్స్ : 89,500, డిమాండ్ ఫారమ్స్ : 18,60,000, 7 రిజిస్టర్స్ : 497 సెట్స్, గ్రూప్ రిజిస్ట్రేషన్ ఫారమ్స్ : 30,000 మరియు ఎఫ్.టి.ఓ.రిజిస్టర్స్ : 75.

| | | |
|---|---|---|
| టెండరు ఫారమ్స్ అమ్మకము | : | ది. 19-04-2025 తేది నుండి 21-04-2025 తేదీ వరకు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు డ్వామా కార్యాలయము, మచిలీపట్నం నందు. |
| టెండరు ఫారమ్స్ సమర్పించుటకు ఆఖరు తేది | : | ది. 22-04-2025 సాయంత్రం 3 గంటలలోపు డ్వామా కార్యాలయము, మచిలీపట్నం నందు. |
| టెండరు ఫారమ్స్ తెరచు తేది | : | ది. 23-04-2025 ఉదయం 10 గంటలకు జాయింట్ కలెక్టరు చాంబర్ నందు, మచిలీపట్నం. |

**టెండరు షెడ్యూల్**

**టెండరు షెడ్యూల్** ను **"Project Director, DWMA, KRISHNA"** వారి పేరున రూ. 5,000/- డిమాండ్ డ్రాఫ్ట్ చెల్లించి పొందవచ్చును. టెండరు యొక్క నియమ నిబంధనలు టెండరు షెడ్యూల్‌తో పాటు పొందవచ్చును.

సం//. **పథక సంచాలకులు, డ్వామా, కృష్ణా జిల్లా.**


## చేనేత, హస్తకళల అభివృద్ధికి సలహాదారుగా బాధ్యతలు స్వీకరించిన సుచిత్ర ఎల్ల





**విజయవాడ, ఏప్రిల్ 18 (వార్తాప్రభ) :** పద్మభూషణ్ అవార్డు గ్రహీత, భారత్ బయోటెక్ సహ వ్యవస్థాపకురాలు సుచిత్ర ఎల్ల చేనేత, హస్తకళల అభివృద్ధికి సలహాదారుగా శుక్రవారం విజయవాడలోని ఆప్కో భవన్‌లో అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం సుచిత్రా ను రెండు సంవత్సరాల కాలపరిమితితో క్యాబినెట్ హోదా లో నియమించింది. ఈ పదవిలో ఆమె రాష్ట్రంలోని చేనేత, హస్తకళా రంగాల బలోపేతానికి వ్యూహాత్మక మార్గదర్శకత్వం అందించనున్నారు. పాలసీ మార్పులపై సలహా, సుస్థిర అభివృద్ధి, మార్కెట్ ప్రాప్యత పెంపు, డిజిటల్ వేదికలు, జియోగ్రాఫికల్ ఇండికేషన్ గుర్తింపుల ప్రోత్సాహం వంటి అంశాలపై ఆమె దృష్టి కేంద్రీకరిస్తారు. ఈ కార్యక్రమంలో చేనేత, జౌళి శాఖ కమిషనర్ రేఖా రాణి పాల్గొని, సుచిత్ర ఎల్లకు శాఖ పురోగతి గురించి వివరించారు. పారిశ్రామికత రంగం లో ఆమెకు ఉన్న అనుభవం, నాయకత్వం చేనేత రంగానికి మంచి ప్రోత్సాహాన్ని అందిస్తుందని ఆమె అభిప్రాయపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం రంగాల వారీగా లక్ష్యబద్ధమైన అభివృద్ధికి నిపుణులను సలహాదారులుగా నియమించేందుకు చేపట్టిన విస్తృత ప్రణాళికలో భాగంగా సుచిత్ర ఎల్ల నియామకం జరిగింది. కార్యక్రమంలో ఆప్కో అధికారులు నాగేశ్వర రావు, కన్న బాబు, రాజా రావు తదితరులు పాల్గొన్నారు

## మట్టిలో మాణిక్యం తాడిబోయిన శ్రీ లక్ష్మీ యాదవ్

● డి.ఆర్.డి.ఎ. ప్రాజెక్ట్ డైరెక్టర్ టి. వి.విజయ లక్ష్మీ








**గుంటూరు,ఏప్రిల్ 18 (వార్తాప్రభ) :** గుంటూరు జిల్లా, పెదకాకాని మండలం, ఉప్పలపాడు గ్రామ జడ్పీ హైస్కూల్లో చదువుతున్న తాడిబోయిన శ్రీ లక్ష్మీ యాదవ్ అనంతపూర్ లో జరిగిన రెండవ సారి జాతీయ ఫుట్ బాల్ గేమ్స్ లో పాల్గొన్న సందర్భంగా సర్టిఫికెట్ బహుకరించడం జరిగింది. మొదటిసారి బీహార్ లో, రెండోసారి అనంతపూర్ లో రెండుసార్లు శ్రీ లక్ష్మీ నేషనల్ ఫుట్ బాల్ గేమ్స్ లో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా గుంటూరు జిల్లా డిఆర్డిఏ పిడి టివి విజయలక్ష్మి ప్రత్యేకంగా చిరంజీవి శ్రీ లక్ష్మి అభినందించారు. ఇంకా భవిష్యత్తులో మరెన్నో నేషనల్ ఫుట్ బాల్ గేమ్స్ ఆడి గ్రామానికి, జిల్లాకి, రాష్ట్రానికి, దేశానికి పేరు తీసుకొని రావాలని ఈ సందర్భంగా శ్రీ లక్ష్మీ యాదవ్ కి ప్రాజెక్ట్ డైరెక్టర్ అభినందనలు తెలిపారు. త్వరలో ఛత్తీస్గఢ్ లో జరిగే జాతీయ ఫుట్ బాల్ గేమ్స్ కి వెళ్ళటానికి శ్రీ లక్ష్మీ గేమ్స్ ప్రాక్టీస్ చేయటం జరుగుతుంది. భవిష్యత్తులో సివిల్స్ కి ప్రిపేర్ అయ్యి ఐఏఎస్ చదవాలని తన లక్ష్యంగా పెట్టుకొని ముందుకు సాగుతున్న తాడిబోయిన శ్రీలక్ష్మికి గ్రామ ప్రజలు, హైస్కూలు ఉపాధ్యాయ, ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు. శ్రీ లక్ష్మీ మరిన్ని విజయాలు సాధించాలనీ వారి ఆకాంక్ష వ్యక్తం చేశారు.

## ప్రపంచ తెలుగు సాహితీ సంబరాలకు డా.సూర్యారావుకు ఆహ్వానం



**కాకినాడ,ఏప్రిల్ 18 (వార్తాప్రభ) :** శ్రీశ్రీ కళావేదిక సాహితీ పట్టాభిషేక మహోత్సవ ములు వేదికగా మే 10,11 -2025 తేదీల లో ఏలూరు మహాలక్ష్మి, గోపాలస్వామి కళ్యాణమం దపంలో జరుగు ప్రపంచ తెలుగు సాహితీ సంబరాలకు నటుడు, కళాకారులు, రిటైర్డ్ పోస్టుమాస్టారు డా.తురగా సూర్యారావుకు ఆహ్వానం అందింది. శ్రీశ్రీ కళావేదిక నిరంతర సాహితీ, సాంస్కృతిక క్రతువులో భాగంగా తెలుగు భాషా,తెలుగు సాహిత్యం, తెలుగు కళలు,తెలుగు సంప్రదాయాల రూల పరిరక్షణలో భాగంగా సాహిత్య ప్రభంజనం సృష్టిస్తూ వందలాది కార్యక్రమాలు చేస్తున్నారు.ఈ నేపధ్యంలో శ్రీశ్రీ కళావేదిక ఆధ్వర్యంలో అంతర్జాతీయ సి.ఈ.ఓ. కత్తిమండ ప్రతాప్ సారథ్యంలో మే10.11 తేదీలు శని, ఆదివారాలలో ఏలూరు జిల్లా. ఏలూరు పట్టణం మహాలక్ష్మి గోపాలస్వామి కళ్యాణమండపం నందు రెండు రోజులపాటు నిర్వహించే ప్రపంచ తెలుగు సాహితీ సంబరాలు శ్రీశ్రీ కళావేదిక సాహితీ పట్టాభిషేక మహోత్సవములు కార్యక్రమానికి డా.సూర్యారావును ఆహ్వానించారు. ప్రపంచ కవితోత్సవం సాహిత్య సదస్సులు కళాప్రదర్శనలు -పుస్తకావిష్కరణలు తదితర సాహిత్య సాంస్కృతిక కార్యక్రమాలు ద్వారా ప్రపంచ సాహిత్య మరియు కళారంగ చరిత్రలో ఈ కార్యక్రమం పలు వరల్డ్ రికార్డును కైవసం చేసుకోనుంది.ఈ బృహత్తరమైన ప్రపంచ తెలుగు సాహితీ సంబరాలలో పాల్గొనాలని కోరారు.

## నేడు పట్టణంలో పురపాలక సంఘం ఆధ్వర్యంలో ఈ - వేస్ట్ సేకరణ : కమిషనర్ రమణబాబు



**నందిగామ ,ఏప్రిల్ 18 (వార్తాప్రభ) :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకముగా చేపట్టిన స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛఆంధ్ర భాగంగా ప్రతి నెల 3వ శనివారము- స్వచ్ఛ దివస్ కార్యక్రమములో భాగంగా నందిగామ పురపాలక సంఘం ఆధ్వర్యములో నేడు ఈ వేస్ట్ సేకరణ లో భాగంగా అవగాహన ర్యాలీ మరియు మానవహారాలు, ప్రతిజ్ఞ చేపట్టనున్నట్లు కమిషనర్ రమణబాబు శుక్రవారం పత్రిక ప్రకటన లో తెలిపారు.ఈ వేస్ట్ వలన పర్యావరణం పై కలిగే దుష్పలితాలు పై ప్రజలకు అవగాహనా కల్పించడం జరుగుతుంది.ఈ వేస్ట్ సేకరణలో భాగంగా స్థానిక గాంధీ సెంటర్ లో ఏర్పాటు చేసిన ఈ వేస్ట్ కిడ్స్ స్టాల్స్ ఏర్పాటు చేశారు.అంతేకాకుండా శ్రీ రామకృష్ణ విద్యానికేతన్ స్కూల్ వ్యాసరచన పోటీలు నిర్వహించడమైనది. కావున ప్రజలదరు మీ దగ్గరలో వున్నా ఈ వేస్ట్ కిస్ట్బ ,స్టాల్స్ కు ఇవ్వవలసినదిగా కోరడమైనది.ఈ కార్యక్రమములో ప్రజలు ప్రజప్రతినిధులు మరియు అధికారులు హాజరు కావలసిందిగా కమిషనర్ కోరారు.

## ఏఐబిఈఏ వారి ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు..




**గుడివాడ,ఏప్రిల్ 18 (వార్తాప్రభ) :** గురువారం రిటైర్డ్ బ్యాంక్ ఎంప్లాయిస్ అసోసియేషన్ గుడివాడ వాళ్ళు ఆల్ ఇండియా బ్యాంక్ ఎంప్లాయిస్ అసోసియేషన్ (AIBEA) వ్యవస్థాపకుడు కామ్రేడ్. హెచ్.ఎల్. పర్వానా 50వ వర్ధంతి సందర్భంగా భవిత కేంద్రం నందు పిల్లలకు (Challenged students) పాడ్స్, స్వీట్స్ పంచటం జరిగింది. ఈ కార్యక్రమంలో బ్యాంక్ రిటైర్డ్ ఎంప్లాయిస్ టి.వి. సుబ్బారావు, పి.సీతారామా రావు, ఎం. రమణ మూర్తి, దేవేంద్ర రావు, పి.వి.ఎస్. ప్రసాద్, కె.భాస్కర రావు, కె.నాగరాజు, కె.బసవేశ్వర రావు, ఎం.వెంకటరావు మొదలగువారు సిబ్బంది హెడమాస్టర్ ఎం.నీలామబరం, శ్రీమతి. షేక్ ఫాజిలా లు పాల్గొన్నారు.

## ఏఎస్ఆర్ జిల్లాలో 362 కిలోల గంజాయి పట్టివేత: ఒకరు అరెస్టు





**అమరావతి,ఏప్రిల్ 18 (వార్తాప్రభ) :** మత్తుపదార్థాల అక్రమ రవాణాపై ప్రభుత్వం ఉక్కుపాదం మోపింది. నిరంతర పర్యవేక్షణ చర్యల్లో భాగంగా, ఎక్సైజ్ విభాగం స్పెషల్ టాస్క్ ఫోర్స్ (ఎస్టీఎఫ్) టీమ్-2 బృందం పెద్దవైలు మండలం, గుతులపుట్టు గ్రామంలో చేపట్టిన దాడిలో 362 కిలోల పొడి గంజాయిను పట్టుకుంది. విశ్వసనీయ సమాచారంతో, ఎస్టీఎఫ్ 2 కు నేతృత్వం వహిస్తున్న టి. మధుబాబు ఆధ్వర్యంలో అమరావతి నుంచి ఈ మారుమూల ప్రాంతం చేరుకుని తనిఖీలు నిర్వహించారు. తనిఖీలలో భాగంగా ఏపీ 39 ఎంవై 2005 నంబరు గల కమాండర్ జీప్లో గంజాయి రవాణా జరుగుతున్నట్లు గుర్తించారు. ఈ దాడిలో వాహనం డ్రైవర్ను అరెస్టు చేశారు. గంజాయి కొనుగోలుదారు, సరఫరాదారు/ఆస్తి యజమాని ఇద్దరిని ఈ కేసులో నిందితులుగా గుర్తించారు. పట్టుబడిన గంజాయి విలువ సుమారు రూ.12.67 లక్షలుగా అంచనా వేశారు. వాహనం విలువ రూ.4 లక్షలుగా ఉంటుందని అధికారులు తెలిపారు. మొత్తం రూ.16.67 లక్షల విలువైన ఆస్తిని స్వాధీనం చేసుకున్నారు. ఈ ఆపరేషన్ను ఎక్సైజ్ కమిషనర్ నిశాంత్ కుమార్, ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ రాహుల్ దేవ్ శర్మ పర్యవేక్షణలో నిర్వహించారు. వీరు తరచూ సమీక్షలు చేయడం, సిబ్బందికి స్పష్టమైన మార్గదర్శకాలను ఇవ్వడం ద్వారా వ్యవస్థ మరింత చురుకుగా పనిచేసేలాచూడగలిగారు. ఈ విజయవంతమైన దాడులకు సాధారణ పరిపాలన (రాజకీయం), ఎక్సైజ్ శాఖల ముఖ్య కార్యదర్శి ముకేష్ కుమార్ మీనా ప్రేరణగా నిలిచారు.

## వారిది అరాచక మాది జనరంజక పాలన - ఎమ్మెల్యే వనమాడి




**కాకినాడ, ఏప్రిల్ 18 (వార్తాప్రభ) :** గత ఐదేళ్లలో వైసీపీ ఆధ్వర్యంలో రాష్ట్రంలో అరాచక పాలన సాగించగా తమ టీడీపీ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు జనరంజక పాలన అందిస్తుందని కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు (కొండబాబు) అన్నారు. అరాచక వైసీపీ హిందూ, ముస్లిం, క్రైస్తవ మతాలకు చెందిన ప్రజల మధ్య చిచ్చురేపి కాలం గడపాలని ఆ పార్టీ అధినేత వైఎస్ జగన్ కుట్రలు చేస్తున్నారని వనమాడి మండిపడ్డారు. శుక్రవారం కాకినాడలోని జిల్లా టీడీపీ కార్యాలయంలో వనమాడి విలేకరులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వనమాడి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం విమర్శలకు తావులేకుండా జనరంజకంగా పరిపాలన అందిస్తోందని అయినా వైసీపీ విమర్శలు చేస్తోందన్నారు. గోవుల మరణాలతో కాదని అభివృద్ధి పైన రాజకీయం చేయాలని వనమాడి వైసీపీ నాయకులకు హితవు పలికారు. భూమన కరుణాకర్ రెడ్డి గతంలో టీటీడీ చైర్మన్గా ఉన్నప్పుడు ఆవు నీటికి బదులు కల్తీ నెయ్యి, నాసిరకం బెల్లం, బియ్యం వంటి వస్తువులకును అధిక ధరలకు కొనుగోలు చేయడమే కాక గోవులకు వేసే దాణాలో కూడా కల్తీ చేసి అక్రమాలు చేశారన్నారు. ప్రభుత్వ పరంగానే కాకుండా పార్టీ పరంగా ప్రజాదర్బార్ నిర్వహించి సమస్యలు పరిష్కారం కోసం కృషి చేస్తోందని చెప్పారు. తిరుమలలో గోవుల సహజ మరణాలను భూతద్దంలో చూపిస్తూ వైసీపీ రాజకీయం చేస్తోందని, గత ప్రభుత్వంలో ఎన్నో అరాచక కార్యక్రమాలు నిర్వహిస్తే ఒక్కనాడు మాట్లాడలేదన్నారు. ప్రభుత్వ విధానాలు ప్రశ్నించిన డాక్టర్ సుధాకర్ మాస్కు అడిగితే పిచ్చోడిని చేసి చనిపోయేలా చేశారని అలాగే డ్రైవర్ సుబ్రహ్మణ్యంను చంపి డోర్ డెలివరీ చేసిన సంఘటనలు వైసీపీ ప్రభుత్వంలో ఉన్నాయన్నారు. టీటీడీ గోవులతో రాజకీయం చేయవద్దని ప్రభుత్వ అభివృద్ధిపై ఛాలెంజ్ చేయాలంటూ వనమాడి వైసీపీ నేతలకు సవాల్ విసిరారు. ఈ సమావేశంలో నగర టీడీపీ అధ్యక్షుడు మల్లిపూడి వీరు, ప్రధాన కార్యదర్శి తుమ్మల రమేష్, శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ ఒమ్మి బాలాజీ పాల్గొన్నారు.

## విద్యార్థులలో జ్ఞాపకశక్తి సృజనాత్మక పెంపొందించేందుకు మెదడుకు మేత : బాల వేదిక కన్వీనర్ నోరి బలరామ కృష్ణ

● చేతిరాత,చిత్ర లేఖనం పై శిక్షణ





**కాకినాడ,ఏప్రిల్ 18 (వార్తాప్రభ) :** విద్యార్థులలో జ్ఞాపకశక్తి సృజనాత్మక పెంపొందించేందుకు నైపుణ్యాభివృద్ధి శిబిరం ఎంతగానో తోడ్పడుతుందని బాల వేదిక కన్వీనర్ నోరి బలరామ కృష్ణ అన్నారు. జగన్నాధపురం మల్లాడి సత్యలింగం నాయకర్ చారిటీస్ ఎయిడెడ్ ఉన్నత పాఠశాల నందు ఈ నెల 16వ తేదీ నుంచి 21 వ తేదీ వరకు విద్యార్థులకు నైపుణ్యాభివృద్ధి శిబిరం నిర్వహిస్తున్నారు.ఈ శిబిరం నందు 184 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ శిబిరం ఐదవ తరగతి నుంచి పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు నిర్వహిస్తున్నారు.ఈ కార్యక్రమం ఎం.ఎస్.ఎన్ చారిటీస్ ఛైర్మన్ మల్లాడి కార్తీక్ నాయకర్, కార్యనిర్వహణాధికారి కె.విజయలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం చేతి రాత,చిత్ర లేఖనం తరగతులు నిర్వహించారు.ఈ సందర్భంగా నోరి బలరామకృష్ణ రచించిన మెదడుకు మేత పుస్తకాన్ని విద్యార్థులతో కలిసి ఆవిష్కరించారు. బాల వేదిక కన్వీనర్ నోరి బలరామకృష్ణ విద్యార్థులలో జ్ఞాపకశక్తి, సృజనాత్మక శక్తిని పెంపొందించడానికి మెదడుకు మేత పుస్తకం సహకరిస్తుందని తెలిపారు.కార్యక్రమ నిర్వాహకులు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎమ్.ఎస్.సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడానికి ఇటువంటి శిక్షణ శిబిరాలు సహకరిస్తాయన్నారు. సాంస్కృతిక వనరులు, శిక్షణ కేంద్రం జిల్లా రిసోర్స్ పర్సన్ కె.వి.ఎస్.ఎస్. ప్రసాద్ చేతిరాత పై శిక్షణను ఇచ్చారు.మదర్ థెరిస్సా ఫైన్ ఆర్ట్స్ అకాడమీ నిర్వాహకులు డాక్టర్ ఎమ్.సత్యానందం చిత్ర లేఖనంపై శిక్షణను ఇచ్చారు.పిల్లి గోవిందరాజులు నైతిక విలువలపై శిక్షణను ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఎం.వి.ఎస్.రామకృష్ణ, కేసరి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## గత పాలనలో గడ్డి మేసిన వైసీపీ నేతలు

● నేడు కూటమి ప్రభుత్వంలో మూగ జీవాలకు సంరక్షణ: డాక్టర్ చప్పిడి



**కాకినాడ రూరల్,ఏప్రిల్ 18 (వార్తాప్రభ) :** గత వైఎస్సార్ సీపీ ప్రభుత్వ పాలనలో చేసిన తప్పులను కూటమి ప్రభుత్వంపై రుద్దే ప్రయత్నం గడ్డి మేసిన ఆనాటి వైసీపీ పెద్దలు చేస్తున్నారని పాయకరావుపేట నియోజ కవర్గం పరిశీలకులు రాష్ట్ర బీసీ కార్పొరేషన్ డైరెక్టర్, వెనుకబడిన తరగతుల సంక్షేమ జేఏసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ .చప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. చేతకాని వైసీపీ పాలనలో 2022లో తిరుపతి పలమనేరు పలుచోట్ల 60 గోవులు చనిపోయిన నిర్లక్ష్యంగా దాచి పెట్టారు.నాసిరకం దాణా ,మందులు కొని కొన్ని చోట్ల గోవులు లేకుండా కూడా దాణా, మందులు కొన్నట్టు లెక్కలు చూపి అనేక విధా లుగా అవినీతికి అప్పటి ప్రభుత్వం పాల్పడింది, చనిపోయిన గోవులను నిర్లక్ష్యంగా చెత్తబుట్టలో కూడా వేయడం జరిగింది.తిరుమల పవిత్రతను నాశనం చేయడమే వైసీపీ లక్ష్యం అన్నారు.ప్రస్తుత కూటమి ప్రభుత్వం గోశాలలు సంరక్షించే విధంగా మంచి దాణా మంచి మందులు ఇవన్నీ ఇస్తూ సక్రమమైన రీతిలో గోశాల నిర్వహించే దిశగా ప్రయత్నం చేస్తుందని ,అయితే 2024లో వైసీపీ ప్రభుత్వంలో 179 ఆవులు చనిపోతే కొన్ని అనివార్య కారణాల వల్ల ప్రస్తుతం 40 మాత్రమే చనిపోవడం జరిగిందన్నారు.వైసీపీ వాళ్ళు చేసిన తప్పులన్నీ కూడా కూటమి ప్రభుత్వంపై రుద్దే ప్రయత్నం చేస్తున్నారుని,ఆ విధానాన్ని మానుకోవాలని డాక్టర్ చప్పిడి సూచించారు. హిందువుల మనోభావాలను దెబ్బతీసే విధంగా వైసీపీ ప్రభుత్వం పనిచేసిందని,కావున వారు ఆ శిక్ష ఇప్పుడు అనుభవిస్తున్నారని డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు తెలియజేశారు.కానీ ఈ సమయంలో భూమన ను గోశాలకి ఆహ్వానించిన రాకుండా రోడ్డుపై బైఠాయించి రాద్ధాంతం చేయటం చాలా విడ్డూరంగా ఉందని ఆయన తెలియజేశారు.

## పలువురికి వెంకట్రామ్ పరామర్శ



**కోడూరు,ఏప్రిల్ 18 (వార్తాప్రభ) :** కోడూరు మండల పరిధిలోని బడేవారిపాలెంలో బడే పిచ్చియ్య తండ్రి బడే రత్న ఆంజనేయులు ఇటీవల మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను ఉల్లిపాలెంలో ఇటీవల తాడిచెట్టుపై నుంచి పడి ఉప్పాల ఏసు మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను, ఉల్లిపాలెంలో లుక్కా చిన నాగేశ్వర రావు మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను,కోడూరులో ఇటీవల గంథం సతీష్, పూతబోయిన శ్రీనివాస్ మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను వెంకట్రామ్ పరామర్శించారు. ఆయన వెంట జనసేన పార్టీ కోడూరు మండల అధ్యక్షులు మర్రె గంగయ్య, ఉప సర్పంచ్ బావిశెట్టి ప్రభాకరరావు, కొల్లి వెంకటేశ్వరరావు (చినబాబు), నాయకులు పూతబోయిన సీతారత్న సాయిబాబు, పూతబోయిన కరుణ కుమార్, కాగిత రామారావు, బచ్చు వెంకటేష్, గుడిసేవ సూర్యనారాయణ, బొలిశెట్టి విఠల్ రావు, జరుగు ఆదినారాయణ, పూషడపు భాను, బండే గణేష్, నాగ అనసూరయ్య, బాసు శివప్రసాద్, గల్లా బాల భాస్కరరావు తదితరులు ఉన్నారు.

## బంటుమిల్లి ఆర్ సి ఎం చర్చ్ ఆధ్వర్యంలో గుడ్ ఫ్రైడే వేడుకలు....



**కృత్తివెన్ను,ఏప్రిల్ 18 (వార్తాప్రభ) :** బంటుమిల్లి విచారణ ఫాదర్ కొండా మహేష్ కుమార్ ఆధ్వర్యంలో గుడ్ ఫ్రైడే వేడుకలు ఆర్ సి ఎం కాథోలికా సంఘస్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. విచారణ పరిధిలోని 16 సంఘం క్రైస్తవులు, బంటుమిల్లి లో జరిగిన సిలువ ప్రదర్శనకు వందలాది మంది పాల్గొన్నారు. 40 రోజుల ఉపవాస దీక్షలో పాల్గొని చివరి దినాల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. బంటుమిల్లి పురవీధుల గుండా 14 స్థలాలను జపిస్తూ గీతాలాపన పాడుకుంటూ ముందుకు సాగారు. వివిధ వేషధారణలతో పలువురు దీక్షాపరులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. మండుటెండను సైతం లెక్కచేయకుండా భక్తులు సిలువ ప్రదర్శనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గొల్ల ప్రవీణ్ టింకు ఫ్రెండ్స్ సర్కిల్ అందరికీ మజ్జిగ పంపిణీ చేశారు. సిలువ ప్రదర్శన అనంతరం ఆర్ సి ఎం చర్చిలో ప్రత్యేక దివ్య బలి పూజా సమర్పించారు. ఈ కార్యక్రమంలో సిస్టర్స్, విజయరాజు, ఉపదేశకులు, సంఘ పెద్దలు, సంఘస్తులు పాల్గొన్నారు.....

## మడిచర్ల గ్రామంలో నవోదయ 2.0 అవగాహనా సదస్సు



**పెదన,ఏప్రిల్ 18 (వార్తాప్రభ) :** ప్రోహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్ గన్నవరం పరిధిలోని బాపులపాడు మండలంలో గల మడిచెర్ల గ్రామంలో నవోదయం 2.0 నిర్వహించారు. ఇందులో భాగంగా విజయవాడ ఎన్ఫోర్స్మెంట్ అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ యు సుబ్బారావు ఆధ్వర్యంలో నాటు సారాయి నిర్మూలన దాని వలన కలిగే అనర్థాలు పై అవగాహన సదస్సు నిర్వహించారు. నాటు సారాయి సేవించడం తయారు చేయడం అమ్మటం చట్ట ప్రకారం నేరమని వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పుట్టా సురేష్ మోటూరి శ్రీనివాస్ దేవినేని సత్యనారాయణ మడిచర్ల గ్రామ వీఆర్ఓ పంచాయతీ కార్యదర్శి ఆరోగ్య శాఖ సిబ్బంది గన్నవరం ఎక్సైజ్ సిఐ డి సురేఖ ఎస్సై సిహెచ్ అల్లూరయ్య సిబ్బంది పాల్గొన్నారు

## జిల్లా పరిషత్ హైస్కూల్ కు రూ. 36,000 అందించిన పాలేటి రాంబాబు



**కోడూరు, ఏప్రిల్ 18 (వార్తాప్రభ) :** కోడూరు మండల పరిధిలోని స్వతంత్ర పురం జిల్లా పరిషత్ హై స్కూల్ 75వ వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆ పాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థి,అఖిల భారతీయ పూర్వ సైనిక సేవ పరిషత్ అధ్యక్షులు కల్నల్ పాలేటి రాంబాబు 36వేల రూపాయలను జిల్లా పరిషత్ హై స్కూల్ అభివృద్ధి కోసం ఫిక్స్ డిపాజిట్ నిమిత్తం ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ సమక్షంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆలా వెంకటరమణకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అవనిగడ్డ నియోజకవర్గంలో అనేక జిల్లా పరిషత్ పాఠశాలలో ఎన్సిసి రావడానికి పాలేటి రాంబాబు ఎంతో కృషి చేశారని, క్రమశిక్షణకు మారుపేరు ఎన్సిసి, ఎన్ఎస్ఎస్ అని అటువంటి ఎన్సిసిని తీసుకొచ్చిన ఘనత పాలేటి రాంబాబు దక్కుతుందని ఎమ్మెల్యే మండలి తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల అభివృద్ధికి సహకరిస్తున్న రాంబాబును ఎమ్మెల్యే అభినందించారు.

## మార్క్ శంకర్ ఆరోగ్యం మెరుగుపడాలి..

● మెగా ఫ్యామిలీకి అమ్మవారి ఆశీస్సులు ఉండాలి.. ● కనకదుర్గ అమ్మవారి సన్నిధిలో పొర్లు దండాలు పెట్టిన ఈశ్వర్





**విజయవాడ,ఏప్రిల్ 18 (వార్తాప్రభ) :** తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గం రామచంద్రపురం మండలం నార్ల ఈశ్వర్ అమ్మవారి మాల వేసి ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అభిమాని నార్ల ఈశ్వర్ పవన్ కళ్యాణ్ అబ్బాయి మార్క్ శంకర్ ఆరోగ్యం బాగుండాలని ఆయన అభిమాని నార్ల ఈశ్వర్ విజయవాడ ఇంద్రకీలాద్రి శ్రీదుర్గమ్మని నార్ల ఈశ్వర్ శ్రీ దుర్గా మల్లేశ్వర అమ్మవారి మెట్లు పూజ చేసి మెట్లు అంగప్రదక్షిణ చేశారు పొర్లు దండాలు పెట్టుకుంటూ అమ్మవారిని దర్శించుకున్నాడు నార్ల ఈశ్వర్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ వాళ్ల అబ్బాయికి మార్కు శంకర్ ఆరోగ్యం కుదుటపడాలని అమ్మవారిని కోరుకున్న వీర అభిమాని నార్ల ఈశ్వర్ మీడియాతో అన్నారు అంతేకాకుండా మెగా ఫ్యామిలీకి వీర అభిమాని అని ఇప్పటికే 23 సార్లు పలు పూజా కార్యక్రమాలు నిర్వహించానని మెగా ఫ్యామిలీకి ఏదైనా జరిగితే నా మనసు కుదుటుగా ఉండదని ఆ భగవంతుని వెంటనే వెళ్లి కోరుకుంటానని నార్ల ఈశ్వర్ అభిమాని తెలిపారు

## బాబును పరామర్శించిన గూటూరు కన్నబాబు



**అనుమసముద్రంపేట,ఏప్రిల్ 18 (వార్తాప్రభ) :** ఏఎస్ పేట గ్రామ టీడీపీ సీనియర్ నాయకుడు వాకిచర్ల వీర ప్రతాప్ కు కాలికి ఇటీవల శస్త్రచికిత్స జరగడం తో టీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ గూటూరు మురళీ కన్నబాబు ఆయన నివాసంకు వెళ్లి పరామర్శించారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు కార్యకర్తలు గూటూరు మురళి కన్నబాబు కు శాలువా కప్పి స్వాగతం పలికారు.అనంతరం మండలం లోని పలు విషయాల పట్ల పిచ్చాపాటిగా చర్చించారు.ఈ సందర్భంగా కన్నబాబు మాట్లాడుతూ నాయకులు కార్యకర్తలు ప్రజల్లో ఉండాలని ప్రతిపక్ష వైస్సార్సీపీ అబద్ధపు ఆరోపణలను తిప్పికొట్టాలని త్వరలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయం కొరకు అందరు సమిష్టిగా కృషి చేయాలని సూచించారు. కార్యకర్తలకు ఎల్లపుడు తోడుగా ఉంటానని కన్నబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ నాయకులు డాక్టర్ షేక్ ఖాజామియా షేక్ ఆఫ్జల్ మాజీ ఎంపీటీసీ షేక్ ఖాదర్ బాషా షేక్ యస్ దాని నీలం గోవిందయ్య షేక్ రఫీ సయ్యద్ అస్మాత్ నలిశెట్టి శ్రీను చదలవాడ కిషోర్ వాకిచర్ల మస్తానయ్య కన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎడిటోరియల్

## నాగబాబు గురించి ఆలోచించడం లేదా ?

నాగబాబు ఎమ్మెల్సీ అయ్యారు. పెద్దల సభలో ఆయన హాయిగా ఆరేళ్ల పాటు ప్రతినిధిగా ఉంటారు. నాగబాబు జీవితంలో ఈ పదవి ఎంతో కీలకమైనది. ఆరున్నర పదుల వయసు దాటిన ఆయనకు రాజకీయ జీవితంలో అంది వచ్చిన అవకాశంగా ఈ పదవి ఉంది అని చెప్పాలి.నాగబాబు రాజకీయం చూస్తే ప్రజారాజ్యంలో తెర వెనక ఉండి సేవలు అందించారు. జనసేనలో అయితే తెర ముందుకే వచ్చారు. పార్టీలో కీలకంగా ఉంటున్నారు. ప్రధాన కార్యదర్శిగా వ్యవహరిస్తున్నారు. ఇక 2019 ఎన్నికల్లో ఆయన నరసాపురం లోక్ సభ సీటు నుంచి ఎంపీగా పోటీ చేసి రెండున్నర లక్షలకు పైగా ఓట్లు తెచ్చుకున్నారు. ఆ విధంగా ఆయన మంచి పెర్ఫార్మెన్స్ చేశారు అనే చెప్పాలి.అయితే 2024 ఎన్నికల్లో అనకాపల్లి నుంచి ఎంపీగా పోటీ చేసి పార్లమెంట్ కి వెళ్ళాలన్న ఆయన కోరిక మాత్రం తీరలేదు. ఏది ఏమైనా ఎమ్మెల్సీగా నాగబాబు ఆ పదవిలో కుదురుకున్నారు. అయితే నాగబాబు వట్టి ఎమ్మెల్సీ యేనా ఇంకా పదవులు ఏమైనా రావాల్సినవి ఉన్నాయా అంటే అందరికీ కనిపించేదీ వినిపించేదీ ఆయనకు మంత్రి పదవి బాకీ ఉంది కదా అని.నిజానికి నాగబాబు ఎడం చేత్తో ఎమ్మెల్సీ అయి కుడి చేత్తో మంత్రి పదవిని కొట్టాలి. కానీ ఆయనకు ఆ ఆశలు ఇప్పట్లో తీరుతాయా లేదా అన్నదే చర్చగా ఉంది. తెలుగువారి విశిష్ట పండుగ అయిన ఉగాది వెళ్ళిపోయింది. నిజానికి ఉగాదికే నాగబాబుకు మంత్రియోగం పట్టాలి. కానీ అలా జరగలేదుఇక చూస్తే ఏప్రిల్ నెల కూడా గడిచిపోతోంది. మే నెలలో అమరావతి రాజధాని పనులను తిరిగి ప్రారంభించేందుకు ప్రధాని నరేంద్ర మోడీ వస్తున్నారు. సో ఆ నెల కూడా బిజీగా ఉంటుంది. ఆ మీదట దాటిఏ మంచి ముహూర్తాలు లేవని అంటున్నారు.ఇక మళ్ళీ మంచిరోజులు వచ్చేటప్పటికి లోకల్ బాడీ ఎన్నికలు దగ్గర పడతాయి అని అంటున్నారు. షెడ్యూల్ ప్రకారం 2026 మార్చితో అన్ని స్థానిక సంస్థల పదవీ కాలం ముగుస్తుంది. దాంతో ఆ ఎన్నికలను కూటమి ప్రభుత్వం ఒక సవాల్ గా తీసుకోవాల్సి ఉంది. దాంతో ఆ హడావుడిలో నాగబాబు ఒక్కరికే మంత్రి పదవి ఇచ్చినా అది వేరే అర్ధాలకు సంకేతాలకు దారి తీస్తుంది అని అంటున్నారు. అలాగని ఆయనతో పాటు మరికొందరిని తీసుకుని ఒక స్మాల్ సైజ్ రీషఫలింగ్ చేయాలని చూసినా అసంతృప్తులు మొదలవుతాయి. అవి లోకల్ బాడీ ఫైట్ మీద తీవ్ర ప్రభావాన్ని చూపెడతాయి. అలా కాకుండా లోకల్ బాడీ ఎన్నికల్లో పార్టీకి విజయం చేకూర్చిన వారిని పని మంత్రులను కంటిన్యూ చేస్తూ అపుడు మార్పులు చేర్పులు చేస్తే బాగుంటుంది అన్న ఆలోచనలు కూడా ఉన్నాయట.ఏతా వాతా తేలేది ఏమిటి అంటే కనుక నాగబాబు కు ఇప్పట్లో మంత్రి యోగం లేదు అన్నది. ఇక ఈ విషయాల మీద జనసేన అధినాయకత్వం కూడా పూర్తి అవగాహన ఉంది అని అంటున్నారు. అందుకే నాగబాబుని పిఠాపురం ఇంచార్జిగా బాధ్యతలు అప్పగించి ఆయనను ముందు పెట్టి అక్కడ పార్టీని బలోపేతం చేయాలని ఆలోచిస్తున్నారు అని అంటున్నారు.మొత్తానికి చూస్తే నాగబాబుకు మంత్రి పదవికి చాలా దూరం ఉందని అంటున్నారు. సో ఆయన వరకూ అయితే ఎలా ఉందో కానీ ఇది రాజకీయంగా చర్చగా ఉంది. అయితే ఎవరికి ఏ సమయంలో ఏ పదవి ఇవ్వాలో అన్నీ బాగా తెలిసిన వారుగా చంద్రబాబు ఉన్నారు సో నాగబాబు హామీ నెరవేరుతుంది కచ్చితంగా అని అంటున్నారు. కాకపోతే కాస్తా ఆలస్యం అన్నదే వినిపిస్తున్న మాట.

## వక్ఫ్ సవరణ చట్టం రాజ్యాంగ విరుద్ధం

***జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ గొల్లు కృష్ణ***



**హనుమాన్ జంక్షన్, ఏప్రిల్ 18(వార్తాప్రభ)** వక్ఫ్ సవరణ చట్టం రాజ్యాంగ విరుద్ధమని పలు పార్టీలు స్వచ్ఛంద సంస్థలు ముస్లిం సంఘాలు సుప్రీంకోర్టుని ఆశ్రయించగా న్యాయస్థానం కేంద్ర ప్రభుత్వాన్ని పలు అంశాలపై ప్రశ్నల పరంపర కొనసాగించి ఈ చట్టం ప్రస్తుతం నిలుపుదల చేస్తూ కేంద్రం తరపున సొలిసిటర్ జనరల్ సుప్రీంకోర్టును హామీ ఇవ్వడం రాజ్యాంగ విజయమని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు గొల్లు కృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు, కేవలం ఒక మతాన్ని టార్గెట్ చేస్తూ వారికి సంబంధించిన ఆస్తులపై ప్రభుత్వమే కన్నేసి చట్టాన్ని తనకు అనుకూలంగా తయారు చేసుకోవడం దారుణమన్నారు . ప్రతిపక్షాలు ఎంత ఆందోళన చేసినా పట్టించుకోకుండా మొండి వైఖరితో కేంద్ర ప్రభుత్వం కేవలం సంఖ్యా బలంగా ముందుకు వెళ్లడం శోచనీయమన్నారు. కోర్టు తీర్పు లౌకిక భారత దేశ పునాదులను పటిష్టపరిచిందని గొల్లు అన్నారు ఇప్పటికైనా కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం కళ్ళు తెరిచి అధికారాన్ని దేశంలోని పేదల కోసం నిరుద్యోగుల కోసం రైతుల కోసం కార్మికుల కోసం పనిచేయాలనుకున్నారు .రాష్ట్రంలోని తెలుగుదేశం జనసేన కూడా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానికి వందిమాగతుల్లా తయారయ్యారన్నారు. భవిష్యత్తులో కాంగ్రెస్ అధికారంలో వచ్చిన వెంటనే బిజెపి చేసిన రాజ్యాంగ వ్యతిరేక చట్టాలు నల్ల చట్టాలన్నిటిని రాహుల్ గాంధీ రద్దు చేస్తారన గొల్లు ఆశాబావం వ్యక్తం చేశారు.



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి కొలుసు పార్ధసారధి కి గన్నవరం విమానాశ్రయం లో కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన అఖిల భారత యాదవ మహాసభ ఏపీ స్టేట్ జనరల్ సెక్రటరీ పెద్దిబోయిన శ్రీనివాస్ యాదవ్, బట్టా సాంబ, బట్టా చిన్నబ్బాయి తదితరులు...**వార్తా ప్రభ, విజయవాడ**

# ఏసు క్రీస్తు మహా త్యాగానికి గుర్తు గుడ్ ఫ్రైడే

**ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని)**
**మూలపాడు ఆర్.సి.ఎం చర్చి వద్ద శిలువ మోసిన ఎంపి**

**ఇబ్రహీంపట్నం ఏప్రిల్ 18(వార్తా ప్రభ ప్రతినిధి):** ప్రపంచ మానవాళి పాప విముక్తి కోసం ఏసు క్రీస్తు చేసిన అంతిమ త్యాగానికి ప్రతీకగా గుడ్ ఫ్రైడే జరుపుకుంటామని ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) అన్నారు. గుడ్ ఫ్రైడ్ సందర్భంగా ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) శుక్రవారం ఇబ్రహీంపట్నం మండలంలోని మూలపాడు గ్రామంలోని ఆర్.సి.ఎం చర్చ్ లో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు.అనంతరం శిలువ మార్గం కార్యక్రమంలో ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) శిలువ మోసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాడు ఏసుక్రీస్తు శిలువ మోస్తూ, శరీరంలోకి మేకులు దించిన సమయంలో కూడా ఆ దేవదూత శాంతినే ప్రభోదించాడన్నారు. అందుకే ఆ ప్రభువు చూపిన మార్గం అనుసరణీయమని తెలిపారు. ప్రజలందరూ ప్రేమ, కరుణ, జాలి, దయ, క్షమాగుణం, ఓర్పు, సహనంతో జీవించేలా చూడాలని ఆ ప్రభువును ప్రార్ధించినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్రకార్యనిర్వహక కార్యదర్శి జంపాల సీతారామయ్య, ఇబ్రహీంపట్నం మండల పార్టీ అధ్యక్షుడు రామినేని రాజా,జిల్లా కార్యనిర్వహక కార్యదర్శి గరికపాటి శివ, మూలపాడు గ్రామ అధ్యక్షుడు కాకి నాగరాజు,ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ కోశాధికారి దండమూడి శ్రీనివాస్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.



# భూమిపై పాపుల రక్షణ కొరకు క్రీస్తు నిష్క్రమణే గుడ్ ఫ్రైడే

**నగర వీధులలో క్రైస్తవులు శిలువ యాత్ర**
**శిలువయాత్రలో పాల్గొన్న మంత్రి కొల్లు రవీంద్ర**



**మచిలీపట్నం ఏప్రిల్ 18 (వార్తాప్రభ ప్రతినిధి)**మానవాళి పాప క్షమాపణ, మోక్ష వాగ్దానం కోసం ఏసుక్రీస్తు చేసిన అంతిమ త్యాగానికి ప్రతీక గుడ్ ఫ్రైడే. ప్రపంచానికి శాంతి సందేశాన్ని ఇస్తూ యేసు శిలువపై రక్తాన్ని చిందించి నిష్క్రమించిన రోజే గుడ్ ఫ్రైడే. విశ్వవ్యాప్తంగా మానవులు పట్ల ప్రేమ, కరుణ, జాలి, దయ, క్షమాగుణం, ఓర్పు, సహనంతో కొనసాగాలని క్రీస్తు సన్మార్గ జీవితం అందరికీ మార్గదర్శకం. మచిలీపట్నం శుక్రవారం గుడ్ ఫ్రైడే సందర్భంగా క్రైస్తవ సోదరులు నగరంలో శిలువ యాత్ర నిర్వహించారు. ఆర్ సి ఎం చర్చ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిలువ యాత్రలో క్రైస్తవ సోదరీ, సహోదరులు పాల్గొన్నారు. ఏసుక్రీస్తు భూలోకంలో పాపుల రక్షణ కోసం పడిన శ్రమలు, భూలోక రక్షణ కోసం శిలువ వేయబడి తిరిగి 3 వరోజు పునరుద్ధుడైన విధానం ను యాత్రలో ప్రసంగిస్తూ పాటలతో క్రీస్తును స్తుతించారు.గుడ్ ఫ్రైడే పురస్కరించుకుని గత నెల నుండి 45 రోజుల పాటు క్రైస్తవ సోదరులు తీసుకున్న ఉపవాస దీక్ష ఆదివారం ఈస్టర్ (మూడవరోజు పునరుద్ధుడైన రోజు)తో ముగుస్తోంది. ఈ శిలువ యాత్ర ఆర్సిఎం చర్చి నుండి లక్ష్మీ టాకీస్ సెంటర్, జిల్లా కోర్ట్ సెంటర్, బస్ స్టాండ్, రేవతి సెంటర్ ,కోనేరు సెంటర్ నుంచి ఫోర్ట్ రోడ్ , బుట్టాయిపేట, రామానాయుడుపేట, నాయుడుబడ్డి సెంటర్ ,పరాసు పేట మీదుగా ఆర్.సి.యం చర్చిలో ఫాదర్ ప్రసంగం ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ప్రార్ధనలో నిర్వహించిన అనంతరం ఆర్సిఎం చర్చిలో భక్తులకు రొట్టి, రసమును పంపిణీ చేశారు. క్రైస్తవ నిర్వహించిన శిలువమార్గంలో రాజకీయ పార్టీనాయకులు పాల్గొన్నారు. గనులు, భూగర్భ ,ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర క్రైస్తవుల విశ్వాసానికి అనుగుణంగా శిలువ మార్గంలో క్రీస్తు యేసు శిలువను మోసి క్రైస్తవులకు గుడ్ ఫ్రైడే శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఏసు క్రీస్తు ప్రభువు చేసిన త్యాగం, ఆయన చూపిన ప్రేమ మన మనసుల్లో శాశ్వతంగా నిలిచి ఉండాలి అని అన్నారు. యేసుక్రీస్తు ఆశీస్సులు రాష్ట్ర ప్రజలకు ఉండాలన్నారు. అలానే ఆయన చూపిన మార్గంలో ప్రతి ఒక్కరు పయనించాలని తెలిపారు. ప్రతి సంవత్సరం గుడ్ ఫ్రైడే రోజున శిలువ మార్గంలో మంత్రి కొల్లు రవీంద్ర పాల్గొంటారు. అలానే జనసేన పార్టీ మచిలీపట్నం ఇంచార్జ్ బండి రామకృష్ణ శిలువను మోసి ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. వైఎస్ఆర్సిపి పార్టీ నాయకుడు పేర్ని కిట్టు ఈ యాత్రలో పాల్గొని క్రైస్తవులందరికీ క్రీస్తు బోధనలు పాటించాలని అన్నారు.

# ఆర్ సీ ఎమ్ చర్చి సంఘం ఆధ్వర్యంలో పరిశుద్ధ శిలువ మార్గం కార్యక్రమం



**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 18 :వార్తా ప్రభ ప్రతినిధి** గుడ్ ఫ్రైడే నీ పురస్కరించుకొని అద్భుత బాల యేసు పుణ్యక్షేత్రం జోజి నగర్ ఆర్.సి.యం చర్చ్ సంఘం వారి ఆధ్వర్యంలో శుక్రవారం పరిశుద్ధ సిలువ మార్గం కార్యక్రమం నిర్వహించారు. ఉదయం 6:30 గంటలకు విద్యాధరపురం నందుగల నాలుగు స్తంభాల సెంటర్ ఆర్ సి ఎం దేవాలయం నుండి ఈ ఊరేగింపు బయలుదేరిన ఈ ఊరేగింపు క్రీస్తు అనుభవించిన పాటులను స్మరిస్తూ 14 స్థలాల గురించి వివరిస్తూ ఈ శిలువ యాత్ర సాగింది. ఈ సిలువ యాత్రలో సితార జంక్షన్ నందు ఫాదర్ ఎం చిన్నప్ప ప్రసంగిస్తూ ఆనాడు కలవరి కొండమీద ప్రపంచ మానవాళి పాప ప్రక్షాళన కోసం తండ్రి దేవుని ఆజ్ఞను శిరసా వహిస్తూ సిలువ మీద మరణం పొంది ప్రపంచ మానవాళికి పాప క్షమాపణ ప్రసాదించి ప్రపంచ మానవాళిని పాపము నుంచి రక్షించి తను సిలువ మీద కార్చిన రక్తం ద్వారా పాప విమోచన కలిగించారని వివరించారు.అనంతరం మూడోవ నాడు ఉత్థానుడై లేచి ఉత్థాన క్రీస్తు గా తండ్రి దేవుని దగ్గరకు స్వర్గరోహణ చేశారని వివరిస్తూ ఈ సిలువ యాత్ర కొనసాగించారు. ఈ సిలువ యాత్ర నాలుగు స్తంభాల సెంటర్ నుంచి అంబేద్కర్ రోడ్డు మీదగా సితార సెంటర్ బైపాస్ రోడ్డు మీదుగా జ్యోతి నగర్ పురవీధులలో నుండి అద్భుత బాల యేసు పుణ్యక్షేత్రం దేవాలయానికి చేరుకుంది. ఈ కార్యక్రమంలో సహాయక గురువులు ఫాదర్ పి సుధాకర్ , కన్యా స్త్రీలు ఉపదేశు లు కౌన్సిల్ మెంబర్స్ ,దళ సభ్యులు విన్స్ అండ్ పాల్ సొసైటీ వారు యువతి యువకులు అందరూ కూడా పాల్గొని ఈ కార్యక్రమము విజయవంతం చేసిన వారందరికీ దీవెనలు అందించారు.





# వ్యాపారస్తులు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుంది

- విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని)
- ఆర్.ఎస్ బ్రదర్స్ నూతన షో రూమ్ ప్రారంభం
- హాజరైన ఎంపి కేశినేని, ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బొండా



**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఎన్డీయే కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత వ్యాపారస్తులు ధైర్యంగా తమ వ్యాపారాలు విస్తరిస్తున్నారు.నూతనంగా ప్రారంభిస్తున్నారు. వ్యాపారస్తులు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందని విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) అన్నారు. బీసెంట్ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్.ఎస్.బ్రదర్స్ షోరూమ్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఎంపి కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో శాప్ చైర్మన్ రవి నాయుడు, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి జంపాల సీతారామయ్య, యువనాయకుడు బొండా సిద్దార్థ కూడా పాల్గొన్నారు. ముందుగా ఎంపి కేశినేని, ఎమ్మెల్యే బొండా జ్యోతి ప్రజ్వలన చేసి ఆర్.ఎస్.బ్రదర్స్ యజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సంరద్భంగా ఎంపి కేశినేని శివనాథ్ మాట్లాడుతూ రాష్ట్రంలో వ్యాపారస్తులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా వాటిని పరిష్కరించేందుకు ఎన్డీయే కూటమి ప్రభుత్వం ముందువుంటుందన్నారు. వ్యాపారస్తులు బాగుంటే రాష్ట్ర భవిష్యత్తు బాగుంటుందన్నారు. వారు ట్యాక్స్ కట్టడంతో పాటు, ఎంతో మందికి ఉపాధి కల్పించటం జరుగుతుందున్నారు.ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ తన నియోజకవర్గంలో ఇలాంటి పెద్ద పెద్ద షో రూమ్ లు రావటం ఎంతో ఆనందంగా వుందన్నారు. భవిష్యత్తు లో ఇలాంటివి మరెన్నో రావాలని ఆకాంక్షించారు. వీటి ద్వారా ఎంతో మందికి జీవనోపాధి లభించి ప్రజల జీవన విధానం మెరుగుపడుతుందన్నారు.



## జిల్లా ప్రధాన న్యాయమూర్తిని మర్యాదపూర్వకంగా కలిసిన ఎస్పీ



**మచిలీపట్నం ఏప్రిల్ 18 (వార్తాప్రభ ప్రతినిధి)** కృష్ణాజిల్లా నూతన ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు స్వీకరించిన జి.గోపి ని మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా ఎస్పీ ఆర్.గంగాధరరావు. జిల్లా ప్రధాన న్యాయమూర్తిగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన జి.గోపిని జిల్లా ఎస్పీ ఆర్.గంగాధరరావు న్యాయమూర్తి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలకు సత్వర న్యాయం అందించే దిశగా న్యాయవ్యవస్థ, భద్రతా వ్యవస్థ లు పరస్పర సహకారంతో సమర్థవంతంగా పని చేయాలని ఇరువురు ఆకాంక్షించారు. న్యాయశాఖకు పోలీసుశాఖకు ఉన్న సంబంధ బాంధవ్యాలు మరింతగా మెరుగుపడేలా కృషి చేస్తామన్నారు. నేరం చేసిన వారికి త్వరితగతిన శిక్ష పడేలా పూర్తి సహాయసహకారాలు కావాలని, బాధితులకు పూర్తిస్థాయిలో న్యాయం అందించేలా పోలీసు శాఖ తరపున కృషి చేస్తామని ఎస్పీ తెలిపారు. ఎస్పీ తో పాటు బందరు డిఎస్పి సిహెచ్ రాజా , స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు , చిలకలపూడి ఇన్స్పెక్టర్ అబ్దుల్ నబీ జడ్జి ని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం విజయవంతంగా నిర్వహించాలి

**విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాలు**



**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)** స్వర్ణాంధ్ర స్వచంద్ర కార్యక్రమం విజయవంతంగా నిర్వహించాలని విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యాన చంద్ర శనివారం ఉదయం శాఖాధిపతులు, అధికారులు మరియు సిబ్బందితో నిర్వహించిన టెలి కాన్ఫరెన్స్ లో అన్నారు.ఈ టెలి కాన్ఫరెన్స్లో శనివారం జరగబోయే స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహణ పకడ్బందీగా జరగాలని, ఈ వేస్ట్ గురించి తెలియపరిచే అవగాహన కార్యక్రమాలు పెంచాలని, ప్రజలకు ఈ వేస్ట్ ద్వారా తెలియపరచడమే కాకుండా ప్రజల ద్వారా ఈ వేస్ట్ ను కాలువల్లో చెత్తబుట్టలో పడేయకుండా స్వీకరించాలని తెలిపారు.నగర పరిధిలో గల మూడు జోనల్ కార్యాలయాలలో నూ ఈ వేస్ట్ కార్యక్రమాలను అంగరంగ వైభవంగా నిర్వహించి ప్రజలకు అవగాహన పెంచాలని, ప్రతివార్డ్ లో కూడా కార్యక్రమం అవగాహన కల్పించే విధంగా జరగాలని అధికారులను ఆదేశించారు.

## బీజేపీ సీనియర్ నాయకులు భోగవల్లి శ్రీధర్ మృతి పార్టీకి తీరని లోటు

**విజయవాడ పశ్చిమ ఎమ్మెల్యే సుజనా చౌదరి**



**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఎన్టీఆర్ జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి భోగవల్లి శ్రీధర్ మృతిపై ఎమ్మెల్యే సుజనా చౌదరి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. శ్రీధర్ మృతి పార్టీకి, కుటుంబానికి తీరని లోటని అన్నారు.కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న శ్రీధర్ గురువారం హఠాన్మరణానికి గురయ్యారు. ఈ విషాద వార్త తెలుసుకున్న ఎమ్మెల్యే సుజనా చౌదరి, ఆయన భౌతికకాయాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు.కుటుంబ సభ్యులను పరామర్శించి, ధైర్యం చెప్పారు. పార్టీ ఎల్లప్పుడూ వారి కుటుంబానికి అండగా ఉంటుందని భరోసానిచ్చారు .సుజనా వెంట ఎన్టీఆర్ జిల్లా బీజేపీ అధ్యక్షులు అడ్డూరి శ్రీరామ్, పోతిన భేసు కంటేశ్వరుడు,బలివాడ శివకుమార్ పట్నాయక్, పైలా సురేష్, పచ్చిపులుసు ప్రసాద్, బెవర శ్రీనివాస్, రుద్రపాటి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## జి.కొండూరు మండలంలో గుడ్ ఫ్రైడే ప్రార్ధనలు



**జి కొండూరు: ఏప్రిల్ 18 (వార్తాప్రభ ప్రతినిధి)**జి.కొండూరు మండల వ్యాప్తంగా క్రైస్తవులు వివిధ చర్చి లలో గుడ్ ఫ్రైడే ను భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపూకున్నారు.ఏసుక్రీస్తు సిలువలో పలికిన ఏడు మాటలను గురించి సంఘ పాస్టర్లు భక్తులకు విపులంగా వివరించారు. రోమన్ ప్రభుత్వం ఏసుక్రీస్తు చేసే అద్భుత క్రియ లు,బోధనలు నచ్చక ఆయనను యేరుషలేములో సిలువ వేస్తారని క్రైస్తవుల విశ్వాసం.దీనిని పురస్కరించుకొని క్రైస్తవ సోదరులు గుడ్ ఫ్రైడే సందర్భంగా చర్చిలలో ప్రార్ధన నిర్వహిస్తారు. ఏసుక్రీస్తు ప్రజల కోసమే మరణించాడని ఆయన చూపిన క్షమాగుణం, దయ కరుణ, జాలి మార్గాల లో ప్రజలు జీవించాలని, ఇతరులకు సేవ చేయాలని జి.కొండూరు సి.యస్.ఐ పాస్టర్ యం.జాన్ కోటేశ్వరావు వివరించారు.అలాగే స్థానిక ఆర్ సి యం చర్చి నందు ఫాదర్ మేడేపల్లి థామస్ ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. సండే స్కూల్ విద్యార్థులు ఏసుక్రీస్తు శిలువలోపరిచిన ఏడు మాటలు వివరించారు.

# దేశానికే క్రీడా రాజధాని గా అమరావతి అభివృద్ది చెందుతుంది

**ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని)**

**మూలపాడు క్రికెట్ స్టేడియంలో జర్నలిస్ట్ క్రికెట్ టోర్నమెంట్**

**అమరావతి ప్రీమియర్ లీగ్ ప్రారంభించిన ఎంపి**





**ఇబ్రహీంపట్నం ఏప్రిల్ 18(వార్తా ప్రభ ప్రతినిధి):**దేశానికే క్రీడా రాజధాని గా అమరావతి అభివృద్ధి చెందుతుందని అన్నారు విజయవాడ పార్లమెంట్ సభ్యులు ఎంపి కేశినేని శివనాథ్(చిన్ని). మండల పరిధిలోని మూలపాడు క్రికెట్ స్టేడియంలో మీడియా ప్రతినిధులకు క్రికెట్ టోర్నమెంట్ అమరావతి ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలను ప్రారంభించారు ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని),శాప్ చైర్మన్ రవినాయుడు.టాస్ వేసి మ్యాచ్ ప్రారంభించారు.వార్తా సేకరణలో నిరంతరం తలమునకలై వుండే పాత్రికేయులందరూ కలిసి ఆడుతున్న ఈ అమరావతి జర్నలిస్ట్ క్రికెట్ లీగ్ పోటీల్లో పది క్రికెట్ టీమ్ లు తలపడనున్నాయి. కేశినేని ఫౌండేషన్ ,ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్, శాప్ సహకారంతో క్రికెట్ టోర్నమెంట్ జరుగుతుంది. ముందుగా ఎంపి కేశినేని శివనాథ్, శాప్ చైర్మన్ రవినాయుడు ఈ టోర్నమెంట్ లో తలపడనున్న పది జట్లుకు అభినందనలు తెలిపారు. అనంతరం బెజవాడ మీడియా–సెక్రటేరియట్ ఐఅండ్ పిఆర్ జట్లకు మధ్య జరిగే మ్యాచ్ కి టాస్ వేసి టోర్నమెంట్ ను ప్రారంభించారు. అలాగే సరదా కాసేపు ఎంపి కేశినేని శివనాథ్ క్రికెట్ ఆడారు. ఐపీఎల్ ప్రారంభమై 17 సంవత్సరాలు అయిన సందర్భంగా కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఎంపి కేశినేని శివనాథ్ మాట్లాడుతూ ఎన్టీఆర్ జిల్లాలో తన సొంత నిధులతో గవర్నమెంట్ పాఠశాలల్లోనే కాకుండా, గ్రామ, వార్డ్ స్థాయిల్లో కూడా క్రికెట్ జట్లు తయారు చేసేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లో ప్రణాళిక బద్ధంగా గ్రౌండ్స్ వుండే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పాఠశాలల్లో ,గ్రామాల్లో క్రికెట్ తోపాటు అన్ని క్రీడలు అభివృద్ధి చేయాలనేది మంత్రి నారా లోకేష్ కోరిక..అందుకు తగ్గట్లుగా రాబోయే క్రిస్మస్, సంక్రాంతి సెలవుల్లో జిల్లా వ్యాప్తంగా గ్రామ స్థాయి క్రీడా పోటీలు నిర్వహించే విధంగా ప్రణాళిక రూపొందిస్తున్నట్లు తెలిపారు.నేషనల్ గేమ్స్ జరిగేందుకు రాష్ట్రంలో కావాల్సిన మౌలిక సదుపాయాల ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని, ఆ మౌలిక సదుపాయాల ఏర్పాటు జరిగా ఎపికి ఐపీఎల్ టీమ్ కూడా ఏర్పాటు కానుందని స్పష్టం చేశారు. మూలపాడు ప్రాంతంలోనే స్పోర్ట్స్ సిటీ, స్పోర్ట్స్ యూనివర్శిటీ, అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం నెలకొల్పేందుకు సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ లు తీవ్ర స్థాయిలో కృషి చేస్తున్నారని వెల్లడించారు. మంత్రి లోకేష్ చొరవతో అత్యుత్తమ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం అభివృద్ధి కి ఐసీసీ ఛైర్మన్ జైషా హామీ ఇచ్చారని తెలిపారు.అనంతరం శాప్ చైర్మన్ రవినాయుడు మాట్లాడుతూ వార్తల సేకరణలో నిత్యం శ్రమిస్తున్న జర్నలిస్టులకు ఈ క్రికెట్ మ్యాచులు ఆటవిడుపుగా వుంటాయన్నారు. ఆహ్లాదకర వాతావరణంలో జర్నలిస్టుల మధ్య ఈ క్రికెట్ టోర్నమెంట్ జరగటం చాలా సంతోషంగా వుందన్నారు. రాష్ట్రాన్ని క్రీడాంధ్రప్రదేశ్ గా మార్చేందుకు చంద్రబాబు ప్రత్యేక ప్రణాళికలు రూపొందించారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ కోశాధికారి దండమూడి శ్రీనివాస్, టిడిపి రాష్ట్రకార్యనిర్వహక కార్యదర్శి జంపాల సీతారామయ్య, జిల్లా కార్యనిర్వహక కార్యదర్శి గరికపాటి శివ,మూలపాడు గ్రామ అధ్యక్షుడు కాకి నాగరాజు, ఇబ్రహీంపట్నం మండల పార్టీ అధ్యక్షుడు రామినేని రాజా తదితరులు పాల్గొన్నారు.

## స్వర్ణ భారత్ ట్రస్ట్ ఆత్కూర్ లో ఉచిత వైద్య శిబిరం

**గన్నవరం, ఏప్రిల్ 18 (వార్తాప్రభ ప్రతినిధి)**స్వర్ణ భారత్ ట్రస్ట్ ఆత్కూర్ లోని కామినేని ఆరోగ్య కేంద్రం వారి ఆధ్వర్యంలో ఈ నెల 19వ తారీఖు శనివారం ఉదయం 9 గం నుండి సాయంత్రం 3 గం వరకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించ బడును. ఈ శిబిరం లో గుండె, ఎముకలు %డ% కీళ్లు, సాధారణ జబ్బులతో పాటు కంటి మరియు పంటి పరీక్షలు నిర్వహించి సలహాలు ఇవ్వబడును. బి. పి, రాండమ్ షుగర్, ఈ సి జీ , కంటి చూపు పరీక్షలు ఉచితంగా చేయబడును. శిబిరంకు వచ్చు వారికి మధ్యాహ్నం ఉచిత భోజన వసతి. మరిన్ని వివరములకు 8500944844 కు ఫోన్ చెయ్యండి.

## కూల్ డ్రింక్స్ మానేద్దాం, సహజ పానీయాలే తాగుదాం

**జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో కరపత్రం ఆవిష్కరణ**



**ఇబ్రహీంపట్నం ఏప్రిల్ 18(వార్తా ప్రభ ప్రతినిధి):**కూల్ డ్రింక్స్ మానేద్దాం.. సహజ పానీయాలు సేవిద్దాం అంటూ కొండపల్లి జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో కరపత్రం ఆవిష్కరించారు.కొండపల్లి పట్టణ జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో డాక్టర్ మోహన్ రావు మెమోరియల్ ట్రస్ట్ హాస్పిటల్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా జనవిజ్ఞాన వేదిక ఉపాధ్యక్షులు పెట్ల కామేశ్వరరావు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి అతిధులుగా జె వి వి కొండపల్లి శాఖ గౌరవ అధ్యక్షులు డాక్టర్ మామిడి శీతారామారావు, జెవివి జిల్లా అధ్యక్షులు వెనిగళ్ళ మురళీమోహన్ పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి తరం కూల్ డ్రింక్స్ కు అలవాటు పడి అనారోగ్యానికి లోనవుతున్నారన్నారు. వీటిలో పోషక విలువలు ఉండమన్నారు. దీర్ఘకాలం తాగితే మధుమేహం వచ్చే అవకాశం ఉందన్నారు. కిడ్నీలు రాళ్లు ఏర్పడతాయన్నారు జీర్ణ వ్యవస్థలో సమస్యలు ఉత్పన్నం అవుతాయన్నారు. కూల్ డ్రింక్స్ లో ఉండే కార్బన్ డయాక్సైడ్ ఫాస్ఫారిక్ ఆమ్లాలు శరీరంలోని ఆక్సిజన్ నిల్వలను తగ్గించడం ద్వారా క్యాన్సర్ ఏర్పాడుటకు దారి తీయవచ్చు అని అన్నారు. కేరళ, రాజస్థాన్ ప్రాంతాల్లో కూల్ డ్రింక్స్ ప్లాంట్ల వల్ల భూగర్భ జలాలు అడిగంటిపోయి వ్యవసాయం తీవ్రంగా దెబ్బతింది అన్నారు. సహజ పానీయాలు నిమ్మరసం, చెరుకు రసం, మసాలా మజ్జిగ, కొబ్బరి నీళ్లు, గంజితో షర్బత్, రాగి అంబలి, పానకం మొదలైన వాడటం వలన ఆరోగ్యానికి మేలు చేస్తాయని సోదాహరణంగా వివరించారు. కరపత్ర ఆవిష్కరణ. కొండపల్లి పట్టణ జెవివి శాఖచే ముద్రించబడిన కూల్ డ్రింక్స్ మానేద్దాం సహజపానియాలే తాగుదాం కరపత్రాన్ని డాక్టర్ మామిడి సీతారామారావు డాక్టర్ ఎం రత్నమోహన్రావు, బి మురళీమోహన్ ఈ కామేశ్వరరావు ఎస్వీఎస్ఎస్ ప్రసాద్ ఎస్కే సర్దార్ సాహెబ్ ఏ ఎలమందయ్య సిహెచ్ మురళి ఆవిష్కరించారు. ఈ కరపత్రాన్ని కొండపల్లి పట్టణ ప్రజలకు మరియు పరిసర గ్రామ ప్రజలు అందజేశారు.

## దైవానికి కృతజ్ఞతలు

ప్రవహించే యేరులను
విహరించే పక్షులను
ప్రసాదించెను దేవుడు
ప్రకాశించే తారలను
పుష్పించే పూవులను
విరబూసే నగవులను
ప్రసాదించెను దేవుడు
మురిపంచే పిల్లలను
కదిలిపోయే మేఘాలను
ఎన్నెన్నో అందాలను
ప్రసాదించెను దేవుడు
జారే జలపాతాలను
ప్రాణదాతలు తరువులను
దారి చూపే గురువులను
ప్రసాదించెను దేవుడు
భువిని తల్లిదండ్రులను
జీవితాన మిత్రులను
ఆపదలో ఆప్తులను



చాలా చాలా ఇచ్చిన
దైవానికి కృతజ్ఞతలు

**–గద్వాల సోమన్న,**
ఎమ్మిగనూరు

# ది దుర్గ కో-ఆపరేటివ్ బ్యాంక్ డిపాజిట్ దారులందరకు న్యాయం చేయాలి

- **డి ఐ సి జి సి నుంచి 5 లక్షల లోపు ఉన్న డిపాజిట్ దారులు అందరికి చెల్లింపు మంచే జరుగుతుంది**
- **5 లక్షలు దాటిన డిపాజిట్ దారులకు చెల్లించాలి...**
- **ఇళ్లపై లోన్లు తీసుకున్న వారికి వడ్డీ మినహాయింపు ఇవ్వాలి...**
- **ఉద్యోగస్తులకు న్యాయం చేయాలి- జి.కోటేశ్వరరావు డిమాండ్**

**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)** సిపిఐ విజయవాడ నగర సమితి ఆధ్వర్యంలో వన్ టౌన్ లెనిన్ భవన్ లో పత్రిక విలేకరుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు మాట్లాడుతూ 96 సంవత్సరాల చరిత్ర గలిగిన పాతబస్తీలోని ది దుర్గా కోఆపరేటివ్ బ్యాంక్ లైసెన్సును రద్దు చేస్తూ ఆర్ బి ఐ ఉత్తర్వులు ఇవ్వడం తెలిసినదే, 5 లక్షలు లోపు డిపాజిట్ దార్లకు చెల్లింపు మంచిదే.... డిపాజిట్ ఇన్సూరెన్స్ అండ్ క్రెడిట్ గ్యారెంటీ కార్పొరేషన్ ద్వారా ఐదు లక్షల లోపు డిపాజిట్ చేసుకున్న డిపాజిట్ దారులకు చెల్లించటం మంచిదే, దుర్గ కోఆపరేటివ్ బ్యాంక్ చెందిన రూ 67 కోట్లు డిపాజిట్లు జాతీయ బ్యాంకులు మరియు గవర్నమెంట్ సెక్యూరిటీస్ లో ఉండగా,మొత్తం 11 వేల డిపాజిటర్లకు దుర్గ కోఆపరేటివ్ బ్యాంకు చెందిన చెల్లించవలసినది సుమారు 56 కోట్లు మాత్రమే, మొత్తం అందరికీ చెల్లించగా మిగిలే మిగులుతుందని కోటేశ్వరరావు అభిప్రాయం వ్యక్తం చేశారు.5 లక్షల డిపాజిట్లు దాటిన వారి పరిస్థితి ఏంటి ని ఆయన ప్రశ్నించారు. ఐదు లక్షల పై నుండి సుమారు 50 లక్షల వరకు డిపాజిట్ చేసుకున్న డిపాజిట్ దారులు 298 మందికి చెల్లించవలసినది 30 కోట్ల లోపు మాటే, వారికి ఎప్పుడూ?ఎలా చెల్లిస్తారు? చెప్పవలసిన అవసరం లిక్విడేటర్, మరియు కోపరేటివ్ శాఖ అధికారుల పైన ఉన్నది, వారు ఆ విధంగా తెలియజేసి డిపాజిట్ దారుల ఆందోళన తొలగించవలసిందిగా కోరుతున్నామన్నారు. లోన్లు వసూళ్లపై ప్రణాళిక ప్రకటించాలని దుర్గ కో- ఆపరేటివ్ బ్యాంకు నుండి తమ ఇళ్లపై లోన్లు తీసుకున్న వారి నుండి అసలు 40 కోట్లు కాగా, దీనిపై వడ్డీ ఇబ్బడి ముబ్బడిగా పెరిగిపోయి షుమారు 150 కోట్ల మేరకు చేరుకుంది, పేద, మధ్యతరగతి వర్గాలకు చెందిన వారు మాత్రమే ఈ బ్యాంకులో ఇళ్లపై లోన్లు తీసుకునేది, 2018 సంవత్సరం నుండి లోను కట్టమని అడిగే అధికారులు లేకపోవడం, ఇదే సమయంలో కరోనా కష్టకాలంలో అతలాకుతలమైపోయిన ఆర్థిక వ్యవస్థ వలన ఎవరు సక్రమంగా లోన్లు కట్టలేకపోయారు, ఫలితంగా వడ్డీలకు వడ్డీలు పెరిగిపోవడంతో లోన్లు తీసుకున్న వారు అప్పు విపరీతంగా పెరిగిపోయిందని అందువలన పేద



మధ్యతరగతి వారిని దృష్టిలో ఉంచుకొని వడ్డీ లో మినహాయింపు ఇచ్చి వారిని ఆదుకోవాల్సిందిగా సిపిఐ కోరుతుందని కోటేశ్వరరావు కోరారు. బ్యాంకు ఉద్యోగస్తులను ఆదుకోవాలి: తమ జీవితకాలం దుర్గా కోపరేటివ్ బ్యాంకులో పనిచేస్తున్న ఉద్యోగస్తుల భవిష్యత్తు దృష్టిలో ఉంచుకొని వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని సిపిఐ డిమాండ్ చేస్తున్నదన్నారు. షేర్ హోల్డర్స్ కి పంచాలి: ఎలాగూ 5 లక్షల లోపు డిపాజిట్ దార్లకు ఇన్సూరెన్స్ వారు చెల్లిస్తున్నందున, దుర్గా కోపరేటివ్ బ్యాంకు ఇతర బ్యాంకులలో డిపాజిట్ చేసిన మొత్తాలను ఉపసంహరించుకొని, లోన్లు ఇచ్చిన వారి నుండి వచ్చిన డబ్బు వసూలు చేసిన అనంతరం బ్యాంకులో ఉన్న సుమారు 30 వేల షేర్ హోల్డర్స్ కు విధులను పంచాలని ఆయన డిమాండ్ చేశారు. పై సమస్యల పరిష్కారానికి ఏపీ స్టేట్ కో–ఆపరేటివ్ అధికారులు, ప్రజా ప్రతినిధులు జోక్యం చేసుకొని డిపాజిట్ దారులను, లోను తీసుకున్న లోన్ల లను, ఉద్యోగస్తులను ఆదుకొని సమస్య పరిష్కరించవలసిందిగా సిపిఐ విజయవాడ నగర సమితి డిమాండ్ చేస్తుందన్నారు. ఈ పత్రిక విలేకరుల సమావేశంలో నగర పార్టీ సహాయ కార్యదర్శులు లంక దుర్గారావు, నక్క వీరభద్రరావు, కార్యదర్శి వర్గ సభ్యులు బుట్టి రాయప్ప, మూలి సాంబశివరావు,పంచదార్ల దుర్గాంబ,కొట్టు రమణారావు తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది

**టీడీపీ అధికార ప్రతినిధి నాగుల్ మీరా**









**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)**దివ్యాంగుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని టీడీపీ అధికార ప్రతినిధి నాగుల్ మీరా పేర్కొన్నారు.వీర వసంత దివ్యాంగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మల్లెల లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో సంఘం 38 వ వార్షికోత్సవ వేడుకలు భవానిపురం ఎన్డీఏ కార్యాలయంలో శుక్రవారం ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమానికి పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ టీడీపీ అధికార ప్రతినిధి నాగుల్ మీరా ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సవాళ్లతో కూడిన ఆర్థిక పరిస్థితులు ఉన్నప్పటికీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమాజంలోని వృద్ధుల, వికలాంగుల అన్ని వర్గాల సంక్షేమం కోసం సామాజిక భద్రత పెన్షన్లను అధిక మొత్తంలో పెంపుదల చేశారని తెలిపారు. వారు గౌరవప్రదమైన జీవితాన్ని పొందేందుకు దివ్యాంగుల పింఛన్ రూ 6 వేలకు పూర్తిస్థాయిలో వైకల్యానికి గురైన వారికి నెలకు రూ 15000 కిడ్నీ తల సేమియా వంటి దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు రూ 10,000 పింఛన్ కూటమి ప్రభుత్వం అందిస్తుందన్నారు.దివ్యాంగుల న్యాయపరమైన కోరికలను విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ ( చిన్ని ) ఎమ్మెల్యేలు సుజనా చౌదరి, గద్దే రామ్మోహన్ రావు, బొండా ఉమా మహేశ్వరరావు మరియు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. వికలాంగులకు ప్రత్యేకంగా ఇళ్లను నిర్మించాలని, స్థానిక సంస్థల ఎన్నికల్లో 4% శాతం రిజర్వేషన్లను అందించాలని ఉచిత విద్యుత్తు, పన్నులను దివ్యాంగులకు మినహాయించాలని ప్రభుత్వాన్ని కోరారు.

**దివ్యాంగుల కార్పొరేషన్ ఏర్పాటు చేయండి**

**వీర వసంత దివ్యాంగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మల్లెల లక్ష్మీనారాయణ**

మల్లెల లక్ష్మీనారాయణ మాట్లాడుతూ వికలాంగుల హక్కుల పరిరక్షణ చట్టాన్ని కూటమి ప్రభుత్వం పటిష్టంగా అమలు చేయాలన్నారు. .నిరుపేద దివ్యాంగులకు జీవనోపాధి కోసం రోడ్డు పక్కన ఖాళీ స్థలాల్లో బడ్డీ కోట్లు ఏర్పాటు చేయాలన్నారు. అత్యాచారానికి గురైన దివ్యాంగ మహిళలకు రూ 5 లక్షల ఎక్స్గ్రేషియా ఇవ్వాలని కోరారు. సకలంగులతో సమానంగా వికలాంగులను చూడాలని వారి భద్రత కోసం దివ్యాంగుల కార్పొరేషన్ ఏర్పాటు చేయాలన్నారు. వారు ఆత్మగౌరవంతో బతకడానికి మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు హయాంలోనే ఆసరా పెన్షన్లను ప్రారంభించారని గుర్తు చేశారు సామాజిక భద్రతా పెన్షన్లను, వికలాంగుల పెన్షన్లను పెద్ద మొత్తంలో అందిస్తున్న కూటమి ప్రభుత్వానికి ధన్యవాదములు తెలిపారు. దివ్యాంగుల సంక్షేమానికి సహాయ సహకారాలు అందిస్తూ నిరంతరం కృషి చేస్తున్న ఎమ్మెల్యే సుజనా చౌదరికి ప్రత్యేకంగా ధన్యవాదములు తెలిపారు. కార్యక్రమంలో వీర వసంత దివ్యాంగుల సంక్షేమ సంఘం రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు ఉమామహేశ్వరి, సెక్రటరీ నూర్ అహ్మద్, ఉమ్మడి కృష్ణ, ఎన్టీఆర్ జిల్లాల దివ్యాంగులు పాల్గొన్నారు.

## మానవాళి పాప క్షమాపణ కొరకు కరుణామయుడి త్యాగం

**- గ్రామగ్రామాన భక్తిశ్రద్ధలతో గుడ్ ఫ్రైడే ప్రార్థనలు**

**- పురవీధుల్లో ఆర్ సీఎం చర్చి విశ్వాసుల శిలువ యాత్రలు**





**ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 18 (వార్తా ప్రభ ప్రతినిధి):** కొండపల్లి పట్టణ, ఇబ్రహీంపట్నం గ్రామీణ మండల పరిధిలో గుడ్ ఫ్రైడే పర్వదినాన్ని క్రైస్తవ విశ్వాసులు శుక్రవారం అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఏసుక్రీస్తు త్యాగం, శిలువపై మరణించిన రోజును గుర్తు చేసుకుంటూ చర్చిల్లో గుడ్ ఫ్రైడే ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. కొండపల్లి, ఇబ్రహీంపట్నం, గుంటుపల్లి, మూలపాడు ఆర్ సీఎం చర్చిల విశ్వాసులు పుర వీధుల్లో శిలువ యాత్రలు నిర్వహించారు. గుంటుపల్లిలో ఏసుక్రీస్తు శిలువ మోయడం, ఆయనను కొరడాలతో కొడుతున్న సన్నివేశాలను కళ్లకు కట్టినట్లు చూపించారు. కరుణామయుడు శిలువలో చేసిన ప్రాణ త్యాగంతో మానవ జాతికి పాప విమోచన కలిగిందని బోధకులు తెలిపారు.

**కొండపల్లిలో శిలువ మోసిన అక్కల రామ్మోహన్రావు(గాంధీ)**

ప్రపంచ మానవాళి పాప విముక్తి కోసం ఏసుక్రీస్తు చేసిన అంతిమ త్యాగానికి ప్రతీక గుడ్ ఫ్రైడే అని జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మరియు మైలవరం నియోజకవర్గ ఇన్చార్జ్ అక్కల రామ్మోహన్రావు(గాంధీ) అన్నారు. గుడ్ ఫ్రైడే సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం శిలువ మార్గంలో ఆయన శిలువను మోశారు.

## ఏపీ జూనియర్ వెటర్నరీ సహాయకుల సంఘం ఎన్నికల వాయిదా

**ఎన్నికల అధికారి కె. జగదీశ్వరరావు**

**విజయవాడ,ఏప్రిల్ 18 (వార్తాప్రభ ప్రతినిధి)**ఈనెల 20వ తేదీన లబ్బీపేట లోని వెటర్నరీ హోమ్ లో నిర్వహించాల్సిన ఎపిఎల్ఎస్ఎ, ఎపిజెఓయస్ఎ, ఏపీవిఓఎస్ఎ ఎన్నికలు తాత్కాలికంగా వాయిదా పడినట్లు ఎన్నికల అధికారి కె. జగదీశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఓటరు జాబితా యొక్క ధ్రువీకరణ ప్రతులు, మినిట్స్ పుస్తకం, ఎన్నికల నిర్వహణకు అవసరమైన ఇతర పత్రాలను సంఘ నిర్వాహకులు నిర్ణీత వ్యవధిలో ఎన్నికల సంఘానికి సమర్పించనందున ఎన్నికలు వాయిదా వేయడానికి కారణమన్నారు. సంఘ నిర్వాహకులు ఎన్నికల సంఘం కోరిన పత్రాలను అందజేసిన తర్వాత కొత్త ఎన్నికల తేదీ ప్రకటిస్తామని పేర్కొన్నారు. ఎన్నికల వాయిదా వేసిన అంశాన్ని సంఘం రాష్ట్ర నాయకులకు ఇప్పటికే తెలియజేశామని వివరించారు. ఎన్నికల అదికారుల గా నియమితులైన కె.జగదీశ్వరరావు ఎ. రంజిత్ కుమార్ నాయుడు డి.వేణుమాధవ్ లు సంయుక్తం గా ఎన్నికల వాయిదా నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు ఓటు హక్కు ఉన్న సభ్యులు ఈ విషయాన్ని గమనించాలని జగదీశ్వర రావు ప్రకటనలో తెలిపారు.

# ఎంసెట్ పరీక్షకు పూర్తయిన ఏర్పాట్లు

***మిగతా సెట్స్ కూ ఏర్పాట్లు పూర్తి***

***ఉన్నత విద్యామండలి చైర్మన్ కు త్రిబుల్ ఐటి ల ఛాన్సలర్ గా బాధ్యతలు***

***బాధ్యతలు శ్వీకరించిన ప్రో .కే. మధుమూర్తి***



**అమరావతి,ఏప్రిల్ 18 (వార్తాప్రభ ప్రతినిధి)** ఎంసెట్ ఎంట్రన్స్ పరీక్షకు ఏర్పాట్లు అన్నీ దాదాపుగా పూర్తయ్యాయని ఉన్నత విద్యా మండలి చైర్మన్, త్రిబుల్ ఐటీ ల ఛాన్సర్ ప్రొఫెసర్ కె. మధు మూర్తి చెప్పారు .ఎంసెట్ తో పాటు మిగిలిన సెట్స్ ఎంట్రన్స్ పరీక్షలు కూడా యధావిధిగా జరుగుతాయని ఆయన తెలిపారు. ఉన్నత విద్యా మండలి చైర్మన్గా ఉన్న ప్రొఫెసర్ కె. మధుమూర్తి, త్రిబుల్ ఐటీల ఛాన్సర్గా ఈరోజు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మధుమూర్తి మాట్లాడుతూ రాష్ట్రంలోని త్రిబుల్ ఐటీ లలో నాణ్యత ప్రమాణాలు పెంచడానికి కృషి చేస్తానని ఆయన తెలిపారు .కొన్ని త్రిబుల్ ఐటీల్లో మౌలిక వసతులపైన వచ్చే ఫిర్యాదులను పరిష్కరించి విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పిస్తామని ఆయన హామీ ఇచ్చారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ప్రతిభ కలిగిన విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో చదివి మెరిట్ ప్రాతిపదికన త్రిబుల్ ఐటీల్లో చేరుతున్నారని ,వారి విద్యాభివృద్ధి కోసం కావాల్సిన అన్ని రకాల సదుపాయాలు కల్పిస్తామని ఆయన చెప్పారు. త్రిబుల్ ఐటీ లో చదివిన విద్యార్థులకు మంచి ప్యాకేజీలతో కార్పొరేట్ కంపెనీల్లో ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయని ఆయన గుర్తు చేశారు. త్రిబుల్ ఐటీల్లో విద్యా ప్రమాణాలు పెంచడం, మౌలిక వసతులు మెరుగుపరచడం కోసం ప్రత్యేక కమిటీ కూడా ఏర్పాటు అయిందని ఆయన తెలిపారు. విదేశీ విద్యను ఆంధ్రప్రదేశ్లో అందించే కార్యక్రమాన్ని కూడా ప్రభుత్వం చేపడుతుందని, దీనికి కసరత్తు జరుగుతుందని ఆయన తెలిపారు విదేశాల్లో ఉన్న విద్యార్థులు సైతం ఆంధ్ర ప్రదేశ్కు వచ్చి ఉన్నత విద్యను అభ్యసించడానికి కావలసిన విద్యాసంస్థలు, వాటిల్లో విద్యా బోధన అందించడానికి ప్రభుత్వం కసరత్తు చేస్తుందని తెలిపారు. రాబోయే రోజుల్లో ఆంధ్రప్రదేశ్ విద్యా హబ్బుగా మారుతుందని ఆయన అన్నారు. ప్రస్తుతం అన్ని రకాల ఎంట్రన్స్ టెస్ట్ లు తేదీలు ప్రకటించామని వాటికి అనుగుణంగా ఏర్పాట్లు జరుగుతున్నాయని ప్రొఫెసర్ మధు మూర్తి తెలిపారు. అనుకున్న తేదీల ప్రకారం ఎంసెట్ తో పాటు మిగతా ఎంట్రన్స్ పరీక్షలు కూడా జరుగుతాయని అన్నారు. ఈసారి ఎంసెట్కు ఎక్కువ మంది విద్యార్థులు పరీక్ష రాయబోతున్నారని దానికి తగిన ఏర్పాట్లు కూడా చేస్తున్నామని ఆయన అన్నారు. త్రిబుల్ ఐటీ ఛాన్సర్గా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా ఉన్నత విద్యా మండలి కార్యదర్శి టి వి ఎస్ కృష్ణమూర్తి, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ఓఎస్డి డాక్టర్ వెలగా జోషి తదితరులు కలిసి అభినందనలు తెలియజేశారు

# అన్ని రంగాల్లో యాదవుల వాటా దక్కేవరకు రాజీలేని పోరాటం చేద్దాం.

### యాదవ విద్యావంతుల రాష్ట్ర అధ్యక్షులు శ్రీ చలకాని వెంకట్ యాదవ్ పిలుపు





**సిద్దిపేట,ఏప్రిల్ 18 (వార్తాప్రభ ప్రతినిధి):** జిల్లా కేంద్రంలోని శ్రీకృష్ణ యాదవ ఫంక్షన్ హాల్ లో జరిగిన శుక్ర వారం జరిగిన సిద్దిపేట జిల్లా యాదవ విద్యావంతుల రాజకీయ శిక్షణ తరగతుల్లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాష్ట్ర అధ్యక్షులు చలకాని వెంకట్ యాదవ్ మాట్లాడుతూ యాదవులకు విద్య ఉద్యోగ ఆర్థిక సకల సామాజిక రంగాలలో జనాభా నిష్పత్తి ప్రకారం వాటా దక్కేవరకు యాదవ జాతిని నిత్యం జాగృతం చేసే బాధ్యత విద్యావంతులకు ఉందన్నారు యాదవ విద్యావంతులుగా మనము ఈ జాతికి సేవ చేయాల్సినటువంటి పూర్తిస్థాయి బాధ్యత కూడా మేధావులుగా మనమే తీసుకోవాల్సి ఉందన్నారు. నాడు కాంగ్రెస్ అయినా నేడు బిజెపి అయినా రాష్ట్రంలో గతంలోని బిఆర్ఎస్ అయినా బీసీల వాటా విషయంలో గానీ ప్రధానంగా యాదవులకు జనాభా ప్రకారం వాటా ఇవ్వడం కానీ పూర్తిస్థాయిలో నిర్లక్ష్యం చేయడమే కాకుండా వివక్షపూరిత వైఖరిని అవలంబించాయన్నారు.. జనగణన లో కులగణన చేర్చి లెక్కలు తెలిన యాదవులకు మెరుగైన అవకాశాలు దక్కే అవకాశం ఉందన్నారు. కావున యాదవ విద్యావంతులుగా విద్యార్థుల అభివృద్ధి కోసం సంక్షేమం కోసం ప్రధానంగా రాజధాని నగరంలో ఒక విజ్ఞాన కేంద్రాన్ని యాదవ విజ్ఞాన కేంద్రంగా నిర్మించుకోవాల్సిన బాధ్యత ఉద్యోగస్తులుగా మన అందరి పైన ఉందని అందరూ తోచిన మేరకు ఆర్థిక సహకారాన్ని అందించి భాగస్వామ్యం కావాలన్నారు యాదవుల కోసం పోరాడుతున్న సంఘాలకు అండగా ఉంటూనే మనం కూడా యాదవ జాతికి జాతి కోసం పనిచేస్తున్న వాళ్లకి సహాయ సహకారాలు అందించాలన్నారు. ఇంకా ఈ సమావేశంలో భూభారతి చట్టం పైన దుగ్యాన్ని బాలనర్స్ యాదవ్, మహిళా రిజర్వేషన్ల పైన అచ్యుత యాదవ్ మరియు మూఢనమ్మకాలు బాల్యవివాహాలు పశు పాలకుల నాగరికత పైన పోచబోయిన శ్రీహరి యాదవ్ వక్తలుగా తమ తమ అభిప్రాయాన్ని విద్యావంతులతో పంచుకున్నారు. ఈ సమావేశానికి గొర్రె మల్లికార్జున్ యాదవ్ అధ్యక్షత వహించగా సమన్వయకర్తలుగా ఉండ్రాళ్ల రాజేష్ యాదవ్,దాసరి రాజు యాదవ్ వ్యవహరించారు. ఇంకా ఈ కార్యక్రమంలో దువ్వల్ల మల్లయ్య యాదవ్ పయ్యావుల రాములు యాదవ్ , మామిళ్ళ ఐలయ్య యాదవ్ ,కనుకచంద్రం యాదవ్,బత్తుల రాములుయాదవ్ మామిళ్ల రాముయాదవ్, పయ్యావుల శ్యాముయాదవ్, బొల్లు రాముయాదవ్, తలారి చంద్రశేఖర్ యాదవ్, పోషవేణి రాజు యాదవ్, జెల్ల రవీందర్ యాదవ్,గొల్ల రాజేశ్వర్ యాదవ్, నూనె కుమార్ యాదవ్, మామిండ్ల శ్యాం యాదవ్, పయ్యావుల పర్శరాములు యాదవ్,వేల్పుల రాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం జిల్లా కార్యవర్గాన్ని విస్తరించి నూతన కమిటీని ప్రకటించారు.

# ఉద్యమకారులు ప్లీనరీ విజయవంతం చేయండి.

### ఈ నెల 21న చలో హైదరాబాద్ పోస్టర్ ఆవిష్కరణ



**మహబూబాబాద్ ఏప్రిల్ 18(వార్తా ప్రభ)**జిల్లా కేంద్రంలోని అమరవీరుల స్థూపం వద్ద మహబూబాబాద్ జిల్లా ఉద్యమకారుల జిల్లా ప్రధాన కార్యదర్శి నాయిని శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన తెలంగాణ ఉద్యమకారులు ప్లీనరీ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారుల పోరం ఉమ్మడి వరంగల్ జిల్లా చైర్మన్,మహబూబాబాద్ జిల్లా చైర్మన్,ఉమ్మడి జిల్లా అధికార ప్రతినిధి చల్లా వెంకన్న మాట్లాడుతూతెలంగాణ రాష్ట్ర సాధనే ఏకైక లక్ష్యంగా . 2001 నుండి 2 జూన్ 2014 తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం వరకు అలుపెరుగని పోరాటం చేసిన తెలంగాణ ఉద్యమకారులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని, తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం మంజూరు చేయాలని, ఉద్యమకారుల సంక్షేమ బోర్డును ఏర్పాటు చేసి నిధులు కేటాయించాలని, గుర్తింపు కార్డులు ఇవ్వాలని,దేశ స్వాతంత్ర సమరయోధులకు ఇచ్చినట్లుగా తెలంగాణ స్వాతంత్ర సమరయోధులకు పెన్షన్ మంజూరు చేయాలని,సంక్షేమ బోర్డు ద్వారా రుణాలు అందించాలని,ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని,హెల్త్ కార్డులు మంజూరు చేయాలని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాల లో తెలంగాణ ఉద్యమకారులకు తగిన ప్రాధాన్యత కల్పించాలని,ఇట్టి డిమాండ్ల సాధన కోసం తెలంగాణ ఉద్యమకారులు ఈనెల 21 వ తేదీన హైదరాబాదుకు అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమం తెలంగాణ ఉద్యమకారుల మహబూబాబాద్ తెలంగాణ ఉద్యమకారుల అమర వీరుల స్తూపం వద్ద పోస్టర్ ఆవిష్కరణ జరిగింది ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు నందగిరి రజినీకాంత్, ఉద్యమకారుల ఫోరమ్ జిల్లా అధ్యక్షులు ముద్దసాని వెంకటేస్వర్లు, ప్రధాన కార్యదర్శి నాయిని శ్రీనివాస్ రెడ్డి,, ఉమ్మడి జిల్లా అధికార ప్రతినిధి చల్ల వెంకటేశ్వర్లు, కేసముద్రం మండల అధ్యక్షులు చాగంటి కిషన్, సీనియర్ ఉద్యమ కారులు హనుమంతు, గుజ్జనూరు వెంకన్న, నాగెల్లి వెంకన్న, మోడెమ్ వెంకటేస్వర్లు, భీమన పల్లి యాదగిరి, కాసం ఉప్పల్ రెడ్డి, ఆవుల లింగయ్య, రచ్చ చంద్ర మౌళి.తదితరుల పాల్గొన్నారు .

# కావాలనే తప్పుడు ప్రచారం చేస్తున్నారు : పూనెం శ్రీనివాస్

### అసలు వారసులు ఎవరనన్నది అందరికి తెలుసు మా భూమి జోలికి వస్తే సహించేది లేదు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏప్రిల్ 18 (వార్తాప్రభ ప్రతినిధి)** కొత్తగూడెం, లక్ష్మీదేవిపల్లి మండలం లోతువాగు గ్రామపంచాయతీ పరిధిలోని మోకాళ్ళ గుంపు వద్ద ఉన్న తమ భూమిపై కొందరు కావాలనే దుష్ప్రచారం చేస్తున్నారని, ఇంటిపేరును అడ్డం పెట్టుకుని నేనే వారసుడినంటూ నమ్మిస్తు పడిగ ప్రశాంత్ చేస్తున్న ప్రచారాన్ని ఖండిస్తు పడిగ పాపయ్య వారసురాలైన పడిగ పద్మ అలియాస్ తాటి పద్మతో కలిసి పూనెం శ్రీనివాస్ విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2004 సంవత్సరంలో పడిగ పాపయ్య కి చెందిన 1.30 ఎకరాలు సర్వే నెంబర్. 17/56/ అ. 17/56/అ భూమిని గలిగా బాబురావుకు విక్రయించగా, 2013లో నీలం రామయ్య కొనుగోలు చేశారని, 2018లో తాము కొనుగోలు చేసినట్టు తెలిపారు. పడిగ ఇంటి పేరు చెప్పి తానే వారసుడినని చెప్పుకుంటే సరిపోదని ఎలాంటి లేకుండా పడిగా ప్రశాంత్ ఏ విధంగా వారసుడు అవుతాడొ చెప్పాలన్నారు. పడిగ పాపయ్యకు ఐదుగురు సంతానం కాగా పద్మ మాత్రమే జీవించి ఉన్నారని, కానీ పడిగ ప్రశాంత్, ఎలకం రామకృష్ణ కావాలని తనపై కక్ష సాధింపు చర్యల్లో భాగంగా ఇదంతా చేస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ఐదేళు లోతువాగు సర్పంచ్ గా ఉన్న పడిగ ప్రశాంత్ ఏ రోజు కూడ ఈ భూమి విషయంలో సహకరించకపోగా నేడు ఇలా చేయడం దారుణమన్నారు. తన తండ్రి పడిగ పాపయ్య భూమిని వేరే వాళ్లకు అమ్మడం జరిగిందని పడిగా పాపయ్యకు తామే వారసులమన్న పడిగ పద్మ అలియాస్ తాటి పద్మ పడిగా ప్రశాంత్ కి ఈ భూమికి ఎలాంటి సంబంధం లేదన్నారు. అసలు ఈ భూమికి పడిగా ప్రశాంత్ ఎటువంటి సంబంధం లేదని కావాలనే ఈ భూమి విషయంలో గొడవ చేస్తూ ఇబ్బందులను పెడుతున్నాడని, వారి పేరు మీద ఉన్న భూములను అమ్ముకున్న ప్రశాంత్ ఈ భూమి విషయంలో వివాదాలు సృష్టిస్తే ఉపేక్షించేది లేదని. ఇప్పటికే ఈ భూమి వివాదంలో పోలీస్ స్టేషనులకు ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు.

# బీఓటీ 184వ సమావేశం

**పెద్దపల్లి ఏప్రిల్ 18 (వార్తాప్రభ ప్రతినిధి)** కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ ఆఫ్ ట్రస్టీ (బీఓటీ)184వ సమావేశం గురువారం డిల్లీలో జరిగింది. బోర్డ్ ఆఫ్ ట్రస్టీ చైర్మన్ విక్రమ్ దేవ్ దత్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో కొత్త కాపు లక్ష్మారెడ్డి, బీఎంఎస్ జాతీయ నాయకులు, సీఎంపిఎఫ్ ట్రస్టీ బోర్డ్ సభ్యులు మాట్లాడుతు కనీస పెన్షన్ ను రూ.5 వేలకు పెంచాలని, ఎఫ్పీఎస్ 1971 పింఛను దారులకు ప్రస్తుతమున్న రూ.1000 కనీస పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. పరిశీలిస్తామని అధికారులు హామీ ఇచ్చారు. ఈటీఎఫ్ (ఎక్స్ఛేంజ్ ట్రేడెడ్ ఫండ్)లో పెట్టుబడుల శాతాన్ని 7 నుండి 10 వరకు పెంచేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, సీఎంపీఎఫ్ హెడ్డాఫీస్ లో కూడా పెట్టుబడులను అజమాయిషీ చేసే యంత్రాంగం కూడా ఉండాలని సూచించారు.

# ఇంద్రకీలాద్రిపై పాలన వ్యవస్థ అస్తవ్యస్తంగా మారింది

### వైసీపీ సెంట్రల్ నియోజకవర్గ సమన్వయకర్త మల్లాది విష్ణు



**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)**కూటమి ప్రభుత్వం వచ్చాక ఇంద్రకీలాద్రిపై పాలన వ్యవస్థ అస్తవ్యస్తంగా మారిందని వైసీపీ సెంట్రల్ నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు మండిపడ్డారు. తాజాగా హైదరాబాద్ కి చెందిన భక్తుని కారులో రూ. 20 లక్షల విలువ చేసే బంగారు ఆభరణాలు చోరీకి గురవటంపై ఆయన తీవ్రంగా స్పందించారు. లోకాన్ని రక్షించే ఆ జగన్మాత దర్శనార్థం వచ్చే భక్తులకు భద్రత లేకపోవడం శోచనీయమని మల్లాది విష్ణు అన్నారు. ఈ ప్రభుత్వంలో అమ్మవారి ఆలయంలో భద్రతాపరంగా నిఘా వైఫల్యాలు తరచూ చోటు చేసుకుంటున్నాయని విమర్శించారు. నిత్యం భక్తజన సందోహంతో ఉండే ఇంద్రకీలాద్రిపై భద్రత కరువైందని తాజా ఘటన నిరూపించిందన్నారు. రోజూ 30 వేల మంది భక్తులు దర్శించుకునే ఆలయంలో.. ఇటువంటి ఘటనలు చోటుచేసుకోవటం బాధాకరమన్నారు. ఇంద్రకీలాద్రిపై సౌకర్యాల లేమిపై మంత్రి నారా లోకేశ్ ఇటీవల భక్తులకు క్షమాపణలు చెప్పటం చూశామన్నారు. తాజాగా ఈవో ఆకస్మిక తనిఖీలలో.. ఆలయంలో సెక్యూరిటీ, సదుపాయాల లోపం స్పష్టంగా కనిపించిందని గుర్తు చేశారు. కొండపై వస్తువులు భద్రపరచుకునే చోటు మొదలు అడుగడుగునా అధిక ధరలు వసూలు చేస్తూ.. కాంట్రాక్టర్లు భక్తులను నిలువు దోపిడీ చేస్తున్నారని మండిపడ్డారు. దీనిపై భక్తులు అనేకమార్లు ఫిర్యాదులు చేసినా.. చర్యలు మాత్రం శూన్యమన్నారు. అలాగే అన్నదాన విభాగంలోనూ ఇటీవల సిబ్బంది అవినీతిని చూశామన్నారు. అదే గత వైసీపీ ప్రభుత్వంలో కనకదుర్గమ్మ ఆలయ ప్రతిష్టను కాపాడామని చెప్పుకొచ్చారు. కానీ ఈ ప్రభుత్వంలో పరిస్థితి పూర్తిగా మారిపోయిందని మల్లాది విష్ణు అన్నారు. పేరుకు 200 కి పైగా కెమెరాలున్నా.. వాటిలో చాలా కెమెరాలు సరిగా పనిచేయకపోవటంతో భద్రతా ప్రమాణాలు దయనీయంగా మారాయన్నారు. సీసీ కెమెరాలు పర్యవేక్షించే సిబ్బంది సైతం అంతంతమాత్రంగానే ఉన్నారని.. కనీసం కెమెరాల దృశ్యాలు వీక్షించే స్క్రీన్ లు కూడా సరిగా లేవని దుయ్యబట్టారు. కారు పార్కింగ్ సహా దుర్గగుడి వద్ద చాలా చోట్ల భద్రతా ప్రమాణాలు దారుణంగా ఉన్నాయని మల్లాది విష్ణు అన్నారు. దీంతో దొంగలు చెలరేగిపోతున్నారని మండిపడ్డారు. తరచూ చోరీలు జరుగుతున్నా గుర్తించే పరిస్థితి ఉండట్లేదని.. కనుక తక్షణమే నిఘా వ్యవస్థను పటిష్టపరచాలని మల్లాది విష్ణు అన్నారు. భక్తుల భద్రత, విశ్రాంతి మరియు సేవలపరంగా ఆలయ సిబ్బంది మరింత బాధ్యతగా వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు. పనిచేయని కెమెరాలను తొలగించాలని.. భద్రతను పర్యవేక్షించే సిబ్బందిని వెంటనే నియమించాలన్నారు. దొంగతనాలు, మిస్సింగ్స్ ఇలా అనేక ఘటనలను సులభంగా గుర్తించి.. నిముషాల వ్యవధిలో పోగొట్టుకున్న వస్తువులు తిరిగి ఇచ్చేలా క్రియాశీలక పాత్ర పోషించే నిఘా వ్యవస్థను ఏర్పాటు చేయాలని సూచించారు.

# వార్డు విద్యా కార్యదర్శులను విద్యా అనుబంధ శాఖలలో విలీనం చెయ్యాలి



**ఇబ్రహీంపట్నం ఏప్రిల్ 18 (వార్తా ప్రభ ప్రతినిధి):** శ్రీ సత్య సాయి జిల్లా మడకశిర నియోజకవర్గంలో మంత్రులు అనగాని సత్యప్రసాద్, గొట్టిపాటి రవి కుమార్,ఎస్. సవితమ్మ మరియు వై.సత్య కుమార్ యాదవ్ లను వార్డు ఎడ్యుకేషన్ సెక్రెటరీల సంఘం నాయకులు కలిసి వినతి పత్రాన్ని అందించారు. గ్రామ వార్డు సచివాలయ వ్యవస్థలో కంప్యూటర్ సైన్స్ గ్రాడ్యుయేషన్ కనీస విద్యార్హత తో విద్య శాఖ కు సంబంధించిన అంశాలు ఉన్న పరీక్ష ద్వారా మున్సిపల్ విద్య విధుల కొరకు టెక్నికల్ పోస్టుగా నియామకం కాబడిన ఏకైక పోస్టు వార్డు ఎడ్యుకేషన్ మరియు డేటా ప్రాసెసింగ్ సెక్రెటరీ అని పేర్కొన్నారు. ప్రతిపాదించిన జనరల్ డిగ్రీ అర్హత కలిగిన నాన్-టెక్నికల్ ప్రమోషన్ ఛానెల్ ను వెంటనే సవరించి సరైన టెక్నికల్ ప్రమోషన్ ఛానెల్ కల్పించాలని మరియు విద్యా అనుబంధ శాఖలలో విలీనం చేసి విద్యా వ్యవస్థను మరింత పటిష్టంగా అభివృద్ధి పరచడానికి విద్యా కార్యదర్శుల సాంకేతిక నైపుణ్యాలను పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. వారి నియామక సమయంలో పేర్కొన్న కనీస విద్యార్హత అయిన కంప్యూటర్ సైన్స్ డిగ్రీ నిరూపయోగం కాకుండా విద్యార్థులకు కంప్యూటర్ బోధకులుగా లేదా ఐటీ అనలిస్ట్ గా కూడా నియమించే విధంగా చూడాలని విజ్ఞప్తి చేసారు.ఈ కార్యక్రమంలో వార్డు ఎడ్యుకేషన్ సెక్రటరీల సంఘం నాయకులు అశ్వర్థ, శ్రీనాథ్, క్రాంతి కుమార్ మంత్రులకు వినతి పత్రాన్ని సమర్పించారు.

# సవరణ బిల్లును ఉపసంహరించుకోవాలి.

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ భద్రాచలం, ఏప్రిల్ 18,(వార్తా ప్రభ ప్రతినిధి)** వక్ఫ్ సవరణ బిల్లును ఉపసంహరించు కోవాలని కోరుతూ శుక్రవారం నమాజ్ అనంతరం భద్రాచలం నియోజకవర్గం లో ఉన్న మస్జిద్ కమిటీల సభ్యులు అందరూ కలిసి భద్రాచలం పట్టణంలో అంబేద్కర్ సెంటర్ నుంచి సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు నిరసన ర్యాలీను నిర్వహించి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పొదెం వీరయ్య, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు ,కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనార్టీ అధ్యక్షులు మహమ్మద్ ఖాన్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ రాష్ట్రంలో ఉన్నటువంటి ముస్లింలు ప్రజా స్వామ్యవాదులు, లౌకికవాదులు, రాజ్యాంగ వాదులు కుల మతాలకు అతీతంగా రాజ్యాంగ విరుద్ధమైనటువంటి బిల్లును ఎదురుకోవటానికి దీన్ని రద్దు చేసే వరకు కూడా పోరాటానికి సిద్ధపడటం జరుగుతుంది. వక్ఫ్ సవరణ బిల్లును ఉపసంహరించు కోవాలని, కేంద్ర ప్రభుత్వం ఆమోదించిన నల్ల చట్టాలను వెనక్కి తీసుకొనే వరకు శాంతియుతంగా నిరసన కార్యక్రమాలు తెలుపుతామాన్నారు. ఈ కార్యక్రమం లో సిపిఐ రాష్ట్ర నాయకులు పట్టణ నాయకులు, వెంకటాపురం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు హుస్సేన్ గారు, నియోజకవర్గ మైనార్టీ అధ్యక్షుడు మొహమ్మద్ ఆరిఫ్ , పట్టణ మైనార్టీ అధ్యక్షుడు ఆలీం, టిడిపి నాయకులు షేక్ అజీమ్, జామా మస్జిద్ సదర్ షఫీ, కౌసర్ మజీద్ సదర్ అబ్దుల్లా, మస్తాన్ వలి, అలీమ్ ఖాన్, మరియు బూర్గంపాడు మండలంలోని మస్జీద్ కమిటీ సభ్యులు ముస్లిం సోదరులు ముస్లిం పెద్దలు, యువత,మహిళలు చేతికి నల్లబ్యాడ్జిలు ధరించి, ప్లకార్డులతో నిరసన ర్యాలీను నిర్వహించారు.

# 'మనకోసం ఓ మహా సంబరం.. కృష్ణాఆర్ట్స్ కళావేదిక ఉచిత ప్రవేశం'..

### "8 బుల్లెట్ పాయింట్ నాటికలు.. గుడివాడ ఎస్‌పిఎస్ స్కూల్లో మూడు రోజులు.. నేడు రేపు మరునాడు ఏప్రిల్ 18,19, 20"




రంగాలన్నీ రంగస్థలం మీద కనిపిస్తాయి. ప్రపంచంలోని పాత్రలన్నీ రంగస్థలం పై నటిస్తాయి. మనుషులలో అశాంతికి కారణాలను కథనాలుగా మలిచే మేలిమి రచయితలు, మనుషుల చరిత్రకు రూపమిచ్చే బంగారం లాంటి దర్శకులు, మనుషుల భవిష్యత్తు ఎలా బాగుండాలో ఆలోచనలు పంచే నాటక సంస్థలు మన సంస్కృతిని కళా రూపంగా బ్రతికిస్తూ వస్తున్నాయి. మనం గడిచిన కాలాన్ని వెనక్కి తిరిగి మళ్లీ తీసుకు రాలేము. కానీ నాటకం ఆ పని చేయగలదు. అందుకే నాటకం బలమైనది. నాటకం విన్నా చూసినా మనకు తెలియని బలం వస్తుంది. మన అస్పష్ట భావాలకు స్పష్టత వస్తుంది. మన మనసుకు స్వాంతన చేకూరుస్తుంది. 3 రోజులు పాటు గుడివాడ పట్టణం నడిబొడ్డున.. నాటక రంగానికి హారతులు పట్టిన నేల మీదన..కాలం మళ్ళీ తిరిగొచ్చినట్లు.. పరిషత్ నాటక ప్రదర్శనలు, పోటీలు ఏర్పాటు జరిగింది. ఆనాడు ఆచార్య ఆత్రేయ తెలుగు నాటక పరిషత్ కార్యదర్శి హోదాలో గుడివాడలో నివాసం ఉండి పోటీలు నడిపారు. మళ్ళీ ఇప్పుడు కళా ప్రవీణ పి.వి. సత్యనారాయణ మాష్టారు కృష్ణా ఆర్ట్స్ అండ్ కల్చరల్ అసోసియేషన్ కళాపరిషత్, గుడివాడ పేరున స్థానిక ఎస్పీఎస్ మున్సిపల్ హైస్కూల్ మైదానంలో ఏప్రిల్ 18 శుక్రవారం నుంచి ఏప్రిల్ 20 ఆదివారం వరకు 8 అద్భుతమైన నాటకాలు ఉంటాయి. ప్రతిరోజూ సాయంత్రం 6-45 ని..లకు ఒకటో నాటిక ప్రారంభం అవుతుంది. రాత్రి 8-15 ని..లకు రెండో నాటిక, రాత్రి 9-45 మూడో నాటిక ప్రదర్శిస్తారు. నాటక ప్రదర్శనలకు చేయూత నిచ్చి కళలను ఆదిరించే పెద్దలకు, విజ్ఞులకు మధ్య మధ్యన పురస్కారాలు అందిస్తారు. పూర్తి ఉచితంగా ప్రదర్శనలు చూడవచ్చు. సభలను జయప్రదం చేసి మన బాధ్యతగా కృతజ్ఞతలు తెలిపి, గుడివాడ ఘనతను చాటవచ్చు.

**18 వ తేదీ శుక్రవారం నాటికలు:** 1. సారీ రాంగ్ నెంబర్ 2. కొత్తతరం కొడుకులు 3. 27 వ మైలురాయి.

**పురస్కారాలు:**1.కీ.శే. మాటూరి వెంకటేశ్వరరావు సేవానిధి పురస్కారం.2. పుట్టి నాగలక్ష్మి సాహిత్య సేవ పురస్కారం 19 వ తేదీ శనివారం **నాటికలు:** 1. విడాకులు కావాలి 2. చిగురు మేఘం 3. నాన్నా నేనొచ్చేస్తా **.పురస్కారాలు:**1.డా. వల్లూరిపల్లి సుబ్రహ్మణ్యేశ్వరావు వైద్య సేవా పురస్కారం.2. బోయిన రాజేష్ యువ పురస్కారం (అమెరికా)20 వ తేదీ ఆదివారం: సాయంత్రం 6-00 లకుసేవా రంగంలో యువత పాత్ర - చర్చా వేదిక

**నాటికలు:**1. జనరల్ బోగీలు 2.ఇది అతని సంతకం.

**పురస్కారాలు:**1. కీ.శే. పామర్తి సుబ్బారావు జీవిత సాఫల్య పురస్కారం 2. పరిషత్ నాటక పోటీల విజేతలకు బహుమతి ప్రదానం.3. యువతను నాటక రంగంలో ప్రోత్సాహం గా క్యాష్ బహుమతులు మన గుడివాడ లోగిలిలో నువ్వా నేనా అన్నట్లు జరిగే ఈ నాటక పోటీలకు కుటుంబంతో కలిసి వచ్చి మంచి ఆనందం సొంతం చేసుకోండి. మన భార్యాపిల్లలకు మనకు కూడా మనం చేసే మంచి చెడులు ఈ నాటికల ద్వారా కళ్ళకు కట్టినట్లు కనిపించి మంచి మార్పు వస్తుంది. జీవితమే ఒక నాటకం. అలాంటి నాటకం మనకు తెలివైన పాఠం కూడా. వచ్చిన వాళ్ళు అదృష్టవంతులు. ఇది బుల్లెట్ పాయింట్.

**డాక్టర్ ఎమ్మెస్వీ సత్యనారాయణ బాబు (కపర్ది).**

### దళిత మహిళ ఇంటి ప్రహరిగోడను కూల్చివేసిన

# వారి పై చర్యలు తీసుకొండి.

### మేడ్చల్ జిల్లా అడిషనల్ కలెక్టర్ ను ఆదేశించిన రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య,



**జవహర్ నగర్, ఏప్రిల్ 18:(వార్తా ప్రభ)**జవహర్ నగర్ మున్సిపల్ పరిధిలో ని గిరిప్రసాద్ నగర్ లో నివాసం వుంటున్న దళిత ఒంటరి మహిళ బాలమణి ని ఇంటి ప్రహరి గోడను అక్రమంగా కూల్చివెసిన కాప్రా రెవెన్యూ అధికారులపై చర్యలు తీసుకోవాలని మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ ను రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అదేశించారు. తన ఇళ్ళు ప్రహరిగొడ కూల్చివేసారని బాధితురాలు బాలమణి,డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ అధ్వర్యంలో ఎస్సీఎస్టీ కమిషన్ చైర్మన్ కు పిర్యాదు చేశారు.ఇదుకు స్పందించిన చైర్మన్ అదనపు కలెక్టర్ కు పొన్ చెసి గత ఇరవై ఎళ్ళు గా నివాసం వుంటు చిన్న గది నిర్మించుకొని కూలి పని చెసుకొని జివిస్తున్న మహిళ పై దౌర్జన్యం చెయడం తగదన్నారు. కూల్చివెసిన ప్రహరిగొడను తిరిగి నిర్మించాలని ఆదేశించారు.కూల్చివెసిన ప్రహరిగొడను డిబిఎఫ్ నేత శంకర్,బహుజన సత్తా నాయకులు సింగారయ్య గౌడ్,ఎఐఎఫ్ టియు రాష్ట్ర అధ్యక్షుడు మల్లేషం తదితరులు పాల్గొన్నారు.

# పిడుగుపాటుతో 40 గొర్రెలు మృతి-ఐదు లక్షల ఆస్తి నష్టం

**కామారెడ్డి, ఏప్రిల్ 18:(వార్తా ప్రభ)**కామారెడ్డి మండలంలోని ఇస్రోజు వాడి గ్రామంలో లో శుక్రవారం మధ్యాహ్నం పిడుగుపాటుతో 40 గొర్రెలు మృతి చెందాయి. గ్రామానికి చెందిన కడారి దేవయ్య రోజు మాదిరిగానే గొర్రెలను మేతకు తీసుకువెళ్లగా ఉరుములతో కూడిన పిడుగులు గొర్రెల మందపై పడడంతో 40 కి పైగా గొర్రెలు అక్కడికక్కడే మృత్యువాత పడ్డాయి దీంతో సుమారు ఐదు లక్షల పైగా నష్టం వాటిలినట్లు బాధితుడు తెలిపారు.

## గ్రామ గ్రామాన గుడ్ ఫ్రైడే ప్రార్థనా ర్యాలీలు





**విస్సన్నపేట,ఏప్రిల్ 18 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలో గ్రామ గ్రామాన గుడ్ ఫ్రైడే సందర్భంగా క్రైస్తవ సంఘ పెద్దలు సంఘస్తులు విశ్వాసులు పురవీధులలో భారీ ఎత్తున పాల్గొని శుభశుక్రవారం ప్రార్థనా ర్యాలీలను విజయవంతం చేశారు. కొండపర్వ గ్రామంలో ఆర్ సి ఎం చర్చి ఆధ్వర్యంలో పెద్ద శుక్రవారం కార్యక్రమంలో భాగంగా క్రీస్తు సిలువను మోస్తు మరణించిన గొప్ప రోజును ఉపదేశి తిరువీధి ప్రభాకర్ సంఘస్తుల సహకారంతో ర్యాలీ నిర్వహించారు. మండల కేంద్రంలో జరిగిన ర్యాలీలో క్రైస్తవ సోదరులకు ముస్లిం సోదరులు వాటర్ బాటిళు కూలింగ్ మజ్జిగ అందించి తమ స్నేహాన్ని చాటుకున్నారు. క్రైస్తవ సోదరులు ముస్లిం సోదరులకు స్నేహపూరిత కృతజ్ఞతలు తెలియజేశారు.

## కరకట్ట పై రోడ్డు ప్రమాదం

● ఒకరు మృతి,మరోకరికి గాయాలు..



**ఘంటసాల: అవనిగడ్డ,ఏప్రిల్ 18 (వార్తాప్రభ) :** ఘంటసాల మండలం పాపవినాశనం వద్ద కరకట్ట పై ద్విచక్ర వాహనం అదుపుతప్పి చెట్టును ఢీకొనడంతో ఓ వ్యక్తి అక్కడికక్కడే మృతిచెందగా మరొక వ్యక్తి తీవ్ర గాయాల పాలైన సంఘటన శుక్రవారం జరిగింది. స్థానికుల అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. ఘంటసాల మండలం గోగినేనిపాలెం గ్రామానికి చెందిన దాసి వెంకటేశ్వరరావు, గరికముక్కు శ్రీను బైక్ పై విజయవాడ వెళ్లి వస్తుండగా పాపవినాశనం ఆశ్రమం సమీపంలో బైక్ అదుపు తప్పి చెట్టును ఢీ కొట్టారు. దింతో వెంకటేశ్వరరావు సంఘటన స్థలంలోనే మృతి చెందగా శ్రీను కాలు విరిగింది. స్థానికులు 108 సమాచారం అందించగా మోపిదేవి 108 ఇఎంటి సిహెచ్ వెంకట నరసయ్య, పైలెట్ దిలీప్ బాబు సంఘటన స్థలానికి చేరుకుని గాయాలు పాలైన శ్రీనును మచిలీపట్నం ప్రభుత్వాసుపత్రికి తరలించారు కొద్ది క్షణాల్లో ఇంటికి చేరుకోవాల్సిన వెంకటేశ్వరరావు హఠాత్తుగా మరణించడంతో కుటుంబ సభ్యులు బోరున విలపిస్తున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు ఎస్సై కె. ప్రతాప్ రెడ్డి తమ సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకుని ప్రాధమిక దర్యాప్తు ప్రారంభించారు.

## గుడ్ ఫ్రైడే సందర్భంగా భక్తి శ్రద్ధలతో ప్రార్థనలు

● ఏసుక్రీస్తు సిలువ మార్గంలో భారీగా పాల్గొన్న శ్రమ దిన దీక్ష దారులు, భక్తులు





**నందిగామ,ఏప్రిల్ 18 (వార్తాప్రభ) :** మండలంలో ఏసుక్రీస్తు సిలువ వేసిన పవిత్ర దినమైన గుడ్ ఫ్రైడే ను భక్తిశ్రద్ధలతో శ్రమ దిన దిక్షాదారులు క్రీస్తు సోదరులు ఘనంగా నిర్వహించారు. రాఘవపురం,రామ్ రెడ్డి పల్లి,కమ్మవారిపాలెం, సిలువ గిరి గ్రామాలలోని పరిశుద్ధ దేవాలయం,ఆర్ సి యం,సిఎస్ఐ చర్చిలో ప్రార్థనా మందిరాల్లో గుడ్ ఫ్రైడే సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. సిలువ గిరి రెవరెండ్ ఫాదర్ ఫెలోమెన్ రాజు, వేలంగిణీమాత చర్చ్ రెవరెండ్ ఫాదర్ డి విజయరాజు, డిబిహెచ్ చర్చి రెవరెండ్ ఫాదర్ జోజిరెడ్డి, పలు చర్చి ఫాదర్స్ తేజ పవన్ బ్రదర్స్ ల ఆధ్వర్యంలో జరిగిన క్రీస్తు సిలువ మార్గం వేడుకలు భక్తిశ్రద్ధలతో క్రీస్తు సంఘాల భక్తులు శ్రమ దినదిక్షాదారులు నిర్వహించారు. ఆయా గ్రామాలలో 14 కూడలి వద్ద క్రీస్తు త్యాగాన్ని స్మరిస్తూ మానవాళికి శాంతి చేకూర్చేందుకు క్రీస్తు సిలువ మార్గం పై భక్తులకు దేవదూతగా అవతరించి మానవాళిని ఉద్ధరించరని క్రీస్తు సందేశాన్ని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలు గ్రామాల క్రీస్తు సంఘాల సభ్యులు భక్తులు శ్రమ దిన దీక్షాదారులు పాల్గొన్నారు.

## నేషనల్ హాకీ పోటీలలో డా॥ కె.కె.ఆర్ గౌతమ్ స్కూలు విద్యార్థుల ప్రతిభ



**గుడివాడ,ఏప్రిల్ 18 (వార్తాప్రభ) :** ఈ నెల ఏప్రియల్ 11 నుండి 17 వ తేది వరకు మొహాలీ లో జరిగిన 2వ ఇంటర్ డిస్ట్రిక్ ఓపెన్ నేషనల్ స్కేటింగ్ హాకీ పోటీలలో గౌతమ్ స్కూల్ విద్యార్థులు ఘనమైన ప్రతిభ చాటారని ప్రిన్సిపాల్ పి.లక్ష్మీప్రసాద్ తెలిపారు. 3వ తరగతి విద్యార్థి జె.స్నిగ్ధ మరియు 5వ తరగతి విద్యార్థి పి.కారుణ్యలు 3వ స్థానం సాధించారు. విద్యార్థులు, కోచ్ పి.ఎన్.వి.ఎన్.అయ్యప్పలను పాఠశాల ఆవరణలో జరిగిన అభినందన సభలో ప్రిన్సిపల్స్ సత్యారామ్, లక్ష్మీప్రసాద్, జ్యోతి, ప్రశాంతిలు అభినందించారు.

## ఉనికి కోసమే మాజీ మంత్రి పేర్ని నాని వ్యాఖ్యలు.. పచ్చి అబద్ధాలు : టిడిపి మైనార్టీ నాయకులు



**గుడివాడ,ఏప్రిల్ 18 (వార్తాప్రభ) :** మైనార్టీల సోదరభావాన్ని రెచ్చగొట్టి విద్వేషాలు రెచ్చగొట్టేందుకు మాజీ మంత్రి పేర్ని నాని ప్రయత్నిస్తున్నారని, నిన్న మాట్లాడినవన్నీ అబద్ధాలేనని గుడివాడ టిడిపి మైనార్టీ నాయకులు ఆరోపించారు. శుక్రవారం స్థానిక ఏలూరు రోడ్‌లోని ప్రజావేదిక కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో గురువారం గుడివాడలో మాజీ మంత్రి పేర్ని నాని వ్యాఖ్యలను టిడిపి మైనార్టీ నాయకులు ఖండించారు. మైనార్టీ నాయకులు షేక్ ఇబ్రహీం, రఫీ, సయ్యద్ జబీన్, షేక్ జానీ లు మాట్లాడుతూ గుడివాడలో వైసీపీ నాయకులు లేనట్లు మచిలీపట్నం నుంచి గుడివాడ ప్రకటనలో ఇవ్వడం ద్వారా అర్థమవుతుందన్నారు. వక్ఫ్ బోర్డు అందరికి సంబంధించిన విషయమన్నారు. అంజుమన్ భవనం తాళాలు తన దగ్గర పెట్టుకుని సి.ఐ.పై నిందారోపణలు చేశారన్నారు. గుడివాడలో వైసీపీ నాయకులు లేనట్లు మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందన్నారు. మాజీ మంత్రి ఐనంత మాత్రాన అబద్ధం నిజమవుతుందా ? అని ప్రశ్నించారు. మైనార్టీ నాయకుడుని చెప్పుకునే ఆవ్యక్తి మైనార్టీలకు ఏం న్యాయం చేసాడో స్పష్టం చేయాలన్నారు. ఒక ప్రక్క షాదీ ఖానా మరోప్రక్క ఆరాచకాలు ముఖ్యంగా గుడివాడలో మైనార్టీల మనోభావాలన్నీ దెబ్బతీసాడనీ పరువుతీసాడనీ పేర్కొన్నారు. అధికారులను సైతం భయభ్రాంతులకి గురిచేసాడానీ మైనార్టీలకు విలువ లేకుండా చేశాడనీ వాపోయారు. ఎన్నికల సమయంలో ఎమ్మెల్యే రాముని ఇష్టానుసారం మాట్లాడిన అతన్ని ఊరుకునే ప్రసక్తి లేదన్నారు. గుడివాడలో మైనార్టీలందరూ రాము వెంటే వున్నారనీ స్పష్టం చేశారు. గుడివాడలో ముఖ్యంగా తన ఉనికిని చాటేందుకే కట్టుకథలు అల్లుతున్నాడని ఎద్దేవా చేశారు. నిన్న జరిగిన ర్యాలీలో ఏ ఒక్క వైసిపి నాయకుడు పాల్గొనలేదని ఆరోపించారు. భవిష్యత్తులో అతని ఆరాచకాలు బయటికి తెస్తామని, రాజకీయంగా భూస్థాపితం తప్పదని హెచ్చరించారు. ఈ సమావేశంలో మైనార్టీ నాయకులు షేక్ సత్తార్, అబ్దుల్ మున్వర్ మరియు గుడివాడ పట్టణాధ్యక్షుడు దింట్యాల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## అప్రమత్తతతో అగ్నిప్రమాదాల నివారణ -ఏడిపిఓ ఆంజనేయులు





**గుడివాడ,ఏప్రిల్ 18 (వార్తాప్రభ) :** వేసవికాలంలో అగ్ని ప్రమాదాలు జరిగేందుకు అస్కారం ఉందని, వ్యక్తిగత జాగత్తలు పాటించడం ద్వారా వాటిని నివారించవచ్చని సహాయ జిల్లా అగ్నిమాపక అధికారి జె. ఆంజనేయులు పేర్కొన్నారు. స్థానిక అగ్నిమాపక కేంద్రములో అగ్నిమాపక వారోత్సవాలు 5వ స్థానిక బంటుమిల్లి రోడ్ నందు గల రావి ఆగ్రో ప్రైవేట్ లిమిటెడ్ మరియు బైపాస్ రోడ్డు నందు గల అయ్యప్ప గ్యాస్ ఏజెన్సీస్‌లో పని చేయుచున్న సిబ్బందికి, గుడివాడ అగ్నిమాపక సిబ్బంది అగ్నిప్రమాదాల నివారణ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. విజయవాడ రోడ్డు నందు గల పెట్రోల్ బంక్‌లో అగ్నిప్రమాదాలు సంభవించినపుడు మంటలును ఎలా ఆర్పుట జరుగుతుందో ప్రయోగపూర్వకముగా తెలియజేసి ఫైర్‌ఎక్స్‌టింగ్ విషర్స్ యొక్క వినియోగాన్ని చూపించారు. అనంతరం ప్రజల అగ్నిప్రమాదలపై అవగాహన కల్పించి కరపత్రములు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజా భాగస్వామ్యంతోనే మెరుగైన పోలీసింగ్ : ఎస్పీ గంగాధర్ ఐ పి ఎస్




**హనుమాన్ జంక్షన్,ఏప్రిల్ 18 (వార్తాప్రభ) :** ప్రజలు శాంతియుత జీవనం లో కొనసాగేలా ప్రతి ఒక్కరూ సహకరించాలని, పోలీస్ వ్యవస్థ పట్ల ప్రజల్లో నమ్మకాన్ని పెంపొందించేందుకు గ్రామీణ ప్రాంతాలలో పల్లెనిద్ర చేపట్టినట్లు జిల్లా ఎస్పీ రెడ్డి గంగాధర్ ఐపిఎస్ అన్నారు. హనుమాన్ జంక్షన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కానుమోలు పంచాయతీ కార్యాలయం ఎస్పీ పోలీసు అధికారులతో కలిసి పల్లెనిద్ర చేశారు. జిల్లా ఎస్పీ స్వయంగా గ్రామాల్లో రాత్రి బస చేసి, స్థానిక ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా వింటూవారితో పోలీస్ శాఖ యొక్క కార్యచరణలు, సమస్య వస్తే ఏ విధంగా సహాయం పొందాలి అనేది విపులంగా వివరించారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ ప్రజలు గొడవలకు, ఘర్షణకు పాల్పడకుండా ప్రశాంత వాతావరణంలో జీవనం సాగించాలని, గ్రామస్తులంతా ఐక్యంగా ఉంటూ రాజకీయాలకు అతీతంగా ఉండి గ్రామాల అభివృద్ధి చేసుకోవాలని తెలిపారు. పల్లెనిద్ర ద్వారా ప్రజలకు పోలీసుల సేవలు మరింత దగ్గరయ్యేలా చేయడంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో శాంతి భద్రతలను మరింత మెరుగుపరచడమే లక్ష్యంగా ప్రణాళికలు రూపొందించామన్నారు. పోలీసుల సేవలను అందుబాటులో ఉంచుతూ, గ్రామ స్థాయిలో నేరాలు, సమస్యాత్మక పరిస్థితులపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రత్యేక చర్చలు నిర్వహించారు. పల్లె నిద్ర కార్యక్రమం ద్వారా సమస్యాత్మక గ్రామాల్లో నిఘాను మరింత పటిష్టం చేసి శాంతి భద్రతల పరిరక్షణకు ముందస్తు చర్యలు చేపట్టేందుకు ఆస్కారం ఉంటుందన్నారు. పోలీసులు ప్రజలకు రక్షణ కల్పించేందుకు ఉన్నారని, వారి సేవలను నిర్భయంగా వినియోగించుకోవాలని సూచించారు. జిల్లావ్యాప్తంగా నేర నివారణలో ప్రజలను భాగస్వాములుగా మార్చేందుకు "పల్లె నిద్ర" ఒక గొప్ప వేదికగా మారుతోందని ఎస్పి గంగాధర్ ఐ పి ఎస్ అన్నారు. ముందుగా గ్రామ తెలుగుదేశం నాయకులు , మాజీ సర్పంచ్ చింతల వెంకట శివ అప్పారావు ఎస్పి కి స్వాగతం పలికి పుష్పగుచ్ఛం అందించారు. అనంతరం జరిగిన పల్లెనిద్ర సభకు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎనికెపల్లి సీతమ్మ, హనుమాన్ జంక్షన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కె వి వి ఎన్, సత్యన్నారాయణ, సబ్ ఇన్స్పెక్టర్లు వెలుగుల సురేష్, నీలపాల లక్ష్మీ నరసింహామూర్తి, గన్నవరం నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త చలమలశెట్టి రమేష్ బాబు, చిన్నాల గణేష్ బాబు, వేగిరెడ్డి పాపారావు, ఎనికెపల్లి శ్రీనివాసరావు,పంచాయతీ సెక్రటరీ బొమ్మసాని సుభాష్ కుమార్,గరికిపాటి ఉమా,చింతా శ్రీనివాసరావు, చింతా కృష్ణ, చెడుగొండి శివశంకర్, మర్రాపు కిరణ్, వేగిరెడ్డి బాలాజీ, నాని, దన్నే గాంధీ, పొన్నంపల్లి మాణిక్యాలరావు , రెడ్డి పాండురంగారావు, కాటుమాల పృద్వి, ద%శీ%టగుంట్ల సర్పంచ్ యజ్జవరపు వెంకట రంగారావు, యజ్జవరపు గణపతి తదితరులు పాల్గొన్నారు. అనంతరం చింతల వెంకటశివ అప్పారావు ఇంటిలో విందుభోజనం స్వీకరించారు. కుటుంబ సభ్యులతో కలసి ముచ్చటించారు. అనంతరం డిజిపి ఆదేశాలమేరకు నాకాబంది కార్యక్రమంలో భాగంగా పెరికీడులో పెద్దఎత్తున వాహనాల తనిఖీ నిర్వహించారు.

## మానవాళికి శాంతి సందేశం క్రీస్తు చరితం - పాధర్ కామ క్రీస్తు రాజు



**పెనుగంచిప్రోలు, ఏప్రిల్ 18 (వార్తాప్రభ) :** మానవాళి శాంతి సందేశం క్రీస్తు చరితం అని పాధర్.కామ క్రీస్తు రాజు పేర్కొన్నారు, పెనుగంచిప్రోలు మండలం లోని క్రై స్తవ సోదర,సోదరీ మణు లు"గుడ్ ఫ్రై డే " సందర్భంగా పరిశుద్ధ సిలువ మార్గం ను పెనుగంచిప్రోలు పడమర బజారు ఆర్ సి ఎం చర్చి వద్ద నుండి తూర్పు బజారు ఆర్ సి ఎం చర్చి మీదుగా ముచ్చింతాల ఆర్ సి ఎం చ ర్చి వరకు క్రై స్తవ సోదర,సోదరీ మణు లు,ర్యాలీ గా పరిశుద్ధ సిలువ మార్గం శుక్రవారం నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమంలో ముచ్చింతాల విచారణ గురువు పాధర్ కామ, క్రీస్తు రాజు ఆధ్వర్యంలో ఈ పరిశుద్ధ సిలువ మార్గం నిర్వహించి న్నారు, ఈ సందర్భంగా పాధర్ కామ. క్రీస్తు రాజు,మాట్లాడుతూ ఇతరులకోసం జీవించే జన్మ చరితర్ధమని నిరూపించిన క్రీస్తు చరిత్ర ను "గుడ్ ఫ్రైడే " సందర్భంగా ప్రతి ఒకరు గుర్తు చేసుకోవాలని, లోకానికి శాంతి దూతగా వచ్చిన ఏసు క్రీస్తు కు కల్వరి గిరిపై సిలువ వేసిన శుక్రవారం రోజును "గుడ్ ఫ్రైడే "గా నిర్వహింస్తాం, శరీరం లోకి మేకులు దించిన సమయంలో కూడ ఆ దేవదూత శాంతి నే ప్రభోదించాడు, అందుకే ఆయన చూపిన మార్గం అనుసరణీయం, ఈ స్టర్ పండుగ ఆదివారానికి ముందు వచ్చే శుక్రవారం రోజున జరుపుకునే ఈ పవిత్ర దినం రోజు ఉపవాసం ఉండి ఆయనకు నివాళి అర్పించడం క్రై స్తవ సోదర, సోదరీ మణు లు పాటించే ఆచారం,క్రీస్తుత్యాగని స్మరించు కుంటూ, ఆయన బోధనలుపాటిస్తూ,సర్వమానవ సమానత్వన్ని, శాంతిని నెలకొల్పేం దుకు కృషి చేద్దాం అన్ని జనావాళికి సందేశం ఇచ్చారు. ప్రపంచానికి ప్రేమ తత్వం బోధించి న దయామయు డు, సిలువ పై యేసుక్రీస్తు త్యాగం మ హెూన్న త మై నదని "గుడ్ ఫ్రైడే" సందేశం లో పేర్కొన్నారు, కరుణామయు డి జీవితం మానవాళి కీ అందించిన సందేశ మని, ప్రభు యేసుక్రీస్తు త్యాగా న్ని స్మరిస్తూ క్రైస్త వ సోదర సోదరీ మణులకు ఆధ్యాత్మిక శాంతి కలగాలని ప్రార్ధించారు. యేసుక్రీస్తు సిలువ మోస్తూ న్న వేషాధారణ, రాజ బట్టు లు వేషాధారణలు భక్త ప్రజలు గుండెల్లో ఆకట్టు కున్నాయి. ఈ కార్యక్రమంలో ఉపదేశీలు (పంతుల్లు) కోలాకాని. అర్జున రావు. తుమ్మల. మహేష్,పిడతల. యేసు బాబు. సంఘ పెద్దలు పంద్రకోల. శ్రీనివాసరరావు, గుజర్లపూడి. ఉదయ బాబు, దమ్మాలపాటి. అశోక్. గుజర్ల పూడి. వడ్డీ కాసులు,గేరా. జార్జి. గుర్రం. వినోద్ చింతల. ఏ లియ్య. క్రై స్తవ సోదర, సోదరీ మణులు తదితరులు పాల్గొన్నారు........ అనంతరం ముచ్చింతాల విచారణ ఆర్ సి ఎం.చర్చి లో ప్రత్యేక ప్రార్ధన లు, బైబుల్ వాక్యములు బోదించారు. వచ్చిన క్రై స్త వ భక్తులకు స్వీట్స్ పంపిణీ చేశారు.

## శ్రీ లక్ష్మీనరసింహ స్వామిని సందర్శించుకున్న మంత్రి సారధి



**ఆగిరిపల్లి,ఏప్రిల్ 18 (వార్తాప్రభ) :** రాష్ట్ర గృహ నిర్మాణ సమాచార పౌర సంబంధాల శాఖామంత్రి కొలుసు పార్థసారధి తన జన్మదినోత్సవం సందర్భంగా ఆగిరిపల్లిలోని శ్రీ వ్యాఘ్ర లక్ష్మీనరసింహస్వామి వారిని శుక్రవారం దర్శించుకున్నారు. మంత్రి పార్థసారథికి దేవాలయ ప్రధాన అర్చకులు, దేవాలయ ట్రస్ట్ చైర్మన్ ఆలయ మర్యాదలతో పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అంతరాలయంలో మంత్రి పార్థసారథికి అర్చకులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వేదాశీర్వచనం చేశారు. ఆలయ అర్చకులు స్వామి వారి తీర్థప్రసాదాలతో పాటు స్వామి వారి చిత్రపటాన్ని మంత్రికి బహూకరించారు. అనంతరం ఆగిరిపల్లిలో భారీ కేకును కట్ చేసి అభిమానులను పంచి పెట్టారు. ఈ సందర్భంగా ఆగిరిపల్లిలోని ప్రముఖులు, వివిధ శాఖల అధికారులు, ప్రజలు,అభిమానులు, పార్టీ కార్యకర్తలు మంత్రి పార్థసారథికి పుష్పగుచ్చాలు అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు.

## ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరం



**గుడివాడ,ఏప్రిల్ 18 (వార్తాప్రభ) :** జ్యువలరీ అసోసియేషన్ హాల్, పోతేపల్లి, మచిలీపట్నం శుక్రవారం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరం జువెలరీ పార్క్ అసోసియేషన్ వారి సహకారంతో రెడ్ క్రాస్ చైర్మన్ బాలాజీ, చలమలశెట్టి ప్రసాద్ వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో మణిపాల్ హాస్పిటల్ విజయవాడ వైద్య బృందం క్యాన్సర్ పరీక్షలు నిర్వహించగా జనరల్ విభాగంలో డాక్టర్ వీరేంద్రనాథ్, శివప్రసాద్ లు ఆర్థోపెడిక్ ప్రముఖ వైద్యులు సాయి ప్రసాద్, గైనకాలజీ ప్రముఖ డాక్టర్ వాణి కుసుమ, డెంటల్ వైద్య ప్రముఖులు రావి శ్రీనివాసరావు మరియు ఎల్ వి ప్రసాద్ ఐ ఇన్స్టిట్యూట్ వారు కంటి పరీక్షలను నిర్వహించగా 283 మంది వైద్య పరీక్షలు చేయించుకోగా రెడ్ క్రాస్ తరపున ఉచిత మందులు అందజేశారు. కార్యక్రమంలో రెడ్ క్రాస్ సెక్రటరీ శంకర్ నాథ్ భవిరి, కోశాధికారి కొండపల్లి రాం బాలాజీ, స్టేట్ ఎంసీ మేంబర్ కొత్త గుండు రమేష్ జ్యువలరీ పార్క్ ప్రముఖులు పెద్దేటి సుబ్బారావు, ఎంసీ మెంబర్స్ చలమల శెట్టి మాధవి, తాత లక్ష్మి దుర్గ, రాష్ట్ర కమిటీ సభ్యులు కృష్ణ తేజ, జిల్లా కోఆర్డినేటర్ హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మందపాడు ఆశ్రమంలో వాసవి క్లబ్ బేతవోలు సేవలు



**గుడివాడ,ఏప్రిల్ 18 (వార్తాప్రభ) :** వాసవి క్లబ్ గ్రేటర్ బేతవోలు ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక మందపాడు నైట్ షెల్టర్ ఆశ్రమం లో వృద్ధులకు మజ్జిగ, పళ్ళు, బిస్కెట్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ జిల్లా నాయకులు గాదె మోహన్ బాబు, తెలుగు భాషా వికాస సమితి సమన్వయకర్త డిఆర్బీ ప్రసాద్, వాసవి క్లబ్ గ్రేటర్ బేతవోలు క్లబ్ అధ్యక్షులు నారికిమిల్లి ఈశ్వరరావు, కార్యదర్శి కురిచేటి నరసింహారావు, కోశాధికారి జూపూడి సంపూర్ణమ్మ మరియు వారి కార్యవర్గాన్ని అభినందించారు.

## ఐఎంఏ గుడివాడ శాఖ నూతన కమిటీ నియామకం



**గుడివాడ,ఏప్రిల్ 18 (వార్తాప్రభ) :** ఇండియన్ మెడికల్ అసోసియేషన్ గుడివాడ నూతన కార్యవర్గం నియామకం జరిగినట్లు గుడివాడ శాఖ అధ్యక్షులు డా॥ పాలడుగు వెంకట్రరావు కార్యదర్శి డా॥ పిన్నమనేని రామకృష్ణ ప్రసాద్ లు శుక్రవారం ఒక పత్రిక ప్రకటనలో తెలియజేశారు. గురువారం రాత్రి ఐఎంఏ నందు జరిగిన సర్వసభ్య సమావేశములో 2025 -2026 సం॥ గాను అధ్యక్షునిగా డా॥ మాగంటి శ్రీనివాస్, కార్యదర్శిగా డా॥ పునుకొల్లు శ్రీనివాస్, కోశాధికారిగా డా॥ దేవరపల్లి సూరజ్, ఉపాధ్యక్షునిగా డా॥ ఉండవల్లి సురేష్‌బాబు, ఉప కార్యదర్శిగా డా॥ యమ్. సుందరయ్యలు నూతన కార్యవర్గం గా నియమితుల్యనారు. వారికి ఇండియన్ మెడికల్ అసోసియేషన్ గుడివాడ శాఖ సభ్యులందరూ శుభాకాంక్షలు తెలిపారు.

## గుడిలో వెండి వస్తువులు దొంగిలించిన వ్యక్తి అరెస్ట్

● లక్షన్నర వెండి వస్తువులు, 20 కేజీల రాగి వైర్లు స్వాధీనం




**గుడివాడ,ఏప్రిల్ 18 (వార్తాప్రభ) :** గుడివాడ రూరల్ మండలం మల్లాయిపాలెం శివారు శ్రీకాళహస్తి కాలనీ, శ్రీదేవి నగర్ సాయిబాబా మందిరంలో చోరీకి గురైన వెండి వస్తువులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. శుక్రవారం స్థానిక తాలుకా పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో గుడివాడ సబ్ డివిజన్ పోలీస్ అధికారి ధీరజ్ వినీల్ మాట్లాడుతూ ఈనెల 14వ తేదీన శ్రీదేవి నగర్ లోని సాయిబాబా మందిరంలో జరిగిన దొంగతనం కేసులో నిందితుడు పప్పుల ప్రభు కుమార్ (19) ను వివిధ సాంకేతిక ఆధారాలు మరియు ఇతర సాక్ష్యాల ఆధారంగా ఎస్సై చంటిబాబు తన సిబ్బందితో ఈరోజు ఉదయం 11 గంటలకు నిందితుడిని అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. అతని వద్దనుండి 1 వెండి శఠ గోపం, 1 వెండి కిరీటం, 2 బాబా వెండి పాదుకలు, 1 డిజైన్ గల వెండి పళ్ళెం, 1 చిన్న వెండి పళ్ళెం మొత్తం రూ.1.5లక్షలు విలువ చేసే 1.400 కేజీల విలువ గలిగిన 13 రకాల వెండి వస్తువులతో పాటు రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బిఎస్ఎన్ఎల్ కార్యాలయానికి చెందిన సుమారు రూ. 50,000లు విలువచేసే 20 కిలోల రాగి వైరును నిందితుని వద్దనుండి స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నిందితునిపై గతంలో భీమవరం వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో మరియు రాజానగరం పోలీస్ స్టేషన్లో కేసులు ఉన్నట్లు తెలిపారు. అనంతరం డిఎస్పి చేతుల మీదుగా ఎస్సై చంటి బాబు కి, సిబ్బందికి రివార్డులు అందజేశారు. ఈ కార్యక్రమంలో రూరల్ సీఐ ఎల్ సోమేశ్వరరావు, ఎస్సై ఎన్ చంటిబాబు, సిబ్బంది పాల్గొన్నారు.

## జి.కొండూరు మండలంలో గుడ్ ఫ్రైడే ప్రార్థనలు



**జి.కొండూరు,ఏప్రిల్ 18 (వార్తాప్రభ) :** జి.కొండూరు మండల వ్యాప్తంగా క్రైస్తవులు వివిధ చర్చి లలో గుడ్ ఫ్రైడే ను భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. ఏసుక్రీస్తు సిలువలో పలికిన ఏడు మాటలను గురించి సంఘ పాస్టర్లు భక్తులకు విపులంగా వివరించారు. రోమన్ ప్రభుత్వం ఏసుక్రీస్తు చేసే అద్భుత క్రియ లు,బోధనలు నచ్చక ఆయనను యేరుషలేములో సిలువ వేస్తారని క్రైస్తవుల విశ్వాసం. దీనిని పురస్కరించుకొని క్రైస్తవ సోదరులు గుడ్ ఫ్రైడే సందర్భంగా చర్చిలలో ప్రార్థన నిర్వహిస్తారు. ఏసుక్రీస్తు ప్రజల కోసమే మరణించాడని ఆయన చూపిన క్షమాగుణం, దయ కరుణ, జాలి మార్గాల లో ప్రజలు జీవించాలని, ఇతరులకు సేవ చేయాలని జి.కొండూరు సి.యస్.ఐ పాస్టర్ యం.జాన్ కోటేశ్వరావు వివరించారు. అలాగే స్థానిక ఆర్ సి యం చర్చి నందు ఫాదర్ మేడేపల్లి థామస్ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. సండే స్కూల్ విద్యార్థులు ఏసుక్రీస్తు శిలువలోపరిచిన ఏడు మాటలు వివరించారు.






రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు,గృహ నిర్మాణ శాఖామాత్యులు కొలుసు పార్థసారధి 60వ జన్మదినోత్సవం సందర్భంగా గన్నవరం విమానాశ్రయం వద్ద శుక్రవారం అభిమానులు, మిత్రులు మధ్య కేక్ కట్ చేస్తున్న మంత్రి పార్థసారథి..
-గన్నవరం,ఏప్రిల్ 18 (వార్తాప్రభ) :

## అంగన్వాడీ కేంద్రంలో పౌష్టికాహార పక్షోత్సవాలు...



**పెనుగంచిప్రోలు, ఏప్రిల్ 18 (వార్తాప్రభ) :** చిల్లకల్లు ప్రాజెక్టు ఐసిడిఎస్ సిడిపిఓ లక్ష్మీ భార్గవి, ఏసి డిపిఓ నాగమణి, ఆదేశాల మేరకు సూపర్వైజర్ ఉషారాణి, ఆధ్వర్యంలో పెనుగంచిప్రోలు గ్రామంలో పౌష్టికాహార పక్షోత్సవాలు కార్యక్రమం 9వ అంగన్వాడీ కేంద్రం నందు శుక్రవారం నిర్వహించడం జరిగింది,ఈ కార్యక్రమంలో గర్భవతులకు బాలింతలకు ఏడు నుంచి ఆరు సంవత్సరాల లోపు పిల్లల తల్లిదండ్రులకు తెరఫాటిక్ ఫీడింగ్ మరియు లోప పోషణ పిల్లల గురించి వారి తల్లిదండ్రులకు వివరించడం జరిగింది,ఎత్తు తక్కువ బరువు తక్కువ ఉన్న పిల్లలకు పౌష్టికాహారం మరియు ఆకుకూరలు గుడ్డు పాలు, పెట్టమని తల్లిదండ్రులకు చెప్పటం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు ఎంఎస్కేలు ఏఎన్ఎంలు ఆశాలు లబ్ధిదారులు పాల్గొనడం జరిగింది,

## సంఘటితంగా పని చేద్దాం సమిష్టి విజయాలు సాధిద్దాం - ఎంపీ కేశినేని చిన్ని శివనాథ్



**విస్సన్నపేట,ఏప్రిల్ 18 (వార్తాప్రభ) :** తిరువూరు ఎఎంసి వైస్ చైర్మన్ గా నామినేట్ అయిన టిడిపి సీనియర్ నాయకులు వైభవ్ జ్యూయలరీ అధినేత కుక్కడపు వెంకట నాగేశ్వరరావు కూటమి సభ్యులు ఆర్యవైశ్య ప్రముఖులు తరలి వెళ్లి విజయవాడ పార్లమెంటరీ సభ్యులు ఎంపీ కేశినేని చిన్నిని కలిసి పట్టు శాలువాతో సన్మానించి కృతజ్ఞతలు తెలియజేశారు. అనుకోని అతిధి వలె అక్కడికి వచ్చిన తిరువూరు శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు నూతనంగా పదవి పొందిన నాగేశ్వరావును పట్టు శాలువాతో సన్మానించి అభినందించారు. తిరువూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అబ్జర్వర్ సిహెచ్ చిట్టిబాబు హాజరైన ఈ కార్యక్రమంలో ఎంపీ చిన్ని మాట్లాడుతూ కష్టపడిన ప్రతి ఒక్కరికి తగిన ప్రతిఫలాన్ని పార్టీ అందిస్తుందని రాబోయే గ్రామపంచాయతీ మండల ప్రజా పరిషత్ జడ్పిటిసి మున్సిపాలిటీ సహకార సంఘ ఎన్నికలలో కలిసికట్టుగా పని చేద్దామని కూటమి (టిడిపి బిజెపి జనసేన) ప్రభుత్వం ఆధ్వర్యంలో మెగా విజయాన్ని జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడుకు అందిద్దామన్నారు.

## ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సేవా సంఘం బంటుమిల్లి తాలూకా అధ్యక్షునిగా సుశాంత్ ఏకగ్రీవమైన కార్యవర్గం





**పెడన,ఏప్రిల్ 18 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సేవా సంఘం బంటుమిల్లి తాలూకా కార్యవర్గం ఎన్నికలు శుక్రవారం నాడు ఏకగ్రీవంగా జరిగాయి. బంటుమిల్లి మండల పరిషత్తు అభివృద్ధి అధికారి ప్రాంగణంలోని సమావేశపు హాలులో ఈ ఎన్నికలు జరిగాయి. అధ్యక్షుడిగా ఎన్ సుశాంత్ ఎన్నికయ్యారు. సహాధ్యక్షునిగా జి శివరామకృష్ణ కార్యదర్శిగా జి రామకృష్ణ కోశాధికారిగా జి శివకుమార్ కార్య నిర్వాహక కార్యదర్శిగా జి భరత్ కుమార్ ఉపాధ్యక్షులుగా ఎం శ్రీనివాసరావు అబ్దుల్ సమద్ సూరిబాబు డి ధనలక్ష్మి జి హైమావతి ఎం ఏ రామకృష్ణ సంయుక్త కార్యదర్శులుగా మసుదాబాన్ లేళ్ల ఏసుకుమారి టి రాజు ఎం కరిష్మా తదితరులు ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారులుగా ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కే వి లోకేశ్వర్ రావు బందరు తాలూకా సంఘం ఉపాధ్యక్షుడు ముక్కు వీరబాబు వ్యవహరించారు. ఎన్నికైన ప్రతినిధులను పలువురు అభినందించారు

## గిద్దలూరు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ గా వినుకొండ మమత



**గిద్దలూరు, ఏప్రిల్ 18 (వార్తాప్రభ) :** ప్రకాశం జిల్లా, గిద్దలూరు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ గా వినుకొండ మమత నియమితులయ్యారు. ముండ్లపాడు గ్రామంలో నివాసం ఉంటున్న వినుకొండ మమత ఇటీవల కూటమి ప్రభుత్వం నామినేట్ పదవుల భర్తీకి శ్రీకారం చుట్టింది. అందులో భాగంగా మమతకు పదవి దక్కడంపై ఆమె ఆనందం వ్యక్తం చేస్తుంది. ఈ అవకాశం ఇచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి, విద్యాశాఖమంత్రి నారా లోకేష్ కి, స్థానిక ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి కి వినుకొండ మమతతో పాటు ఆమె భర్త వినుకొండ చిన్న కృతజ్ఞతలు తెలిపారు.

# బిల్లింగ్ వర్కర్స్ వెల్ఫేర్ బోర్డు ని పునరుద్ధరించండి..

● సి.ఐ.టీ.యు. జిల్లా కార్యదర్శి ఎ. కమల డిమాండ్...



**పెనుగంచిప్రోలు, ఏప్రిల్ 18 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు మండలం భవన నిర్మాణ కార్మికుల సమావేశం, పెనుగంచిప్రోలు బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు సముద్రాల వెంకట్రావు అధ్యక్షతన సిఐటియు కార్యాలయం లో శుక్రవారం జరిగింది. ఈ సమావేశం కు ముఖ్య అధితి గా కమల పాల్గొన్నారు,ఈ సందర్భంగా కమల మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల సంక్షేమం కోసం ఏర్పాటుచేసిన బిల్డింగ్ వర్కర్స్ వెల్ఫేర్ బోర్డును ప్రభుత్వం పునరుద్ధరించాలని, మెమో1214 రద్దు చేయాలని, పెండింగ్లో ఉన్న క్లెయిమ్ లకు వెంటనే నిధులు చెల్లించాలని, సంక్షేమ పథకాలముల అమలు కోసం వసూలు చేసిన సెస్ నిధులను, కార్మికుల సంక్షేమానికి మాత్రమే ఖర్చు పెట్టాలని, భవనిర్మాణ కార్మికులకు నష్ట దాయకమైన లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, మరియు ఇతర సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఈనెల ఏప్రిల్ 24వ తేదీన బిల్డింగ్గ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో అన్ని పట్టణ మండల కేంద్రాలలో జరిగే ధర్నా కార్యక్రమాలలో బిల్డింగ్ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని ఆమె పిలుపునిచ్చారు. పెనుగంచిప్రోలు గ్రామంలో జరిగిన బిల్డింగ్ కార్మికుల సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడుతూ, గత ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికులకు అన్యాయం చేసిందని, మేము అధికారంలోకి వస్తే వెంటనే భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు ని పునరుద్ధరిస్తామని, పథకాలు అమలు చేస్తామని, ఎన్నికలకు ముందు నారా చంద్రబాబు నాయుడు ప్రచారం చేశారన్నారు. పవన్ కళ్యాణ్, లోకేష్ కూడా ప్రతి మీటింగ్ లో చెప్పారని,కాని కూటమీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పది నెలలు పూర్తయినా కూడా ఇచ్చిన హామీ అమలకు ఎటువంటి చర్యలు చేపట్టలేదని ఆమె ఆరోపించారు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ చట్టం అమలు చేయాలని సిఐటియు ఆధ్వర్యంలో, అనేక సంవత్సరాలుగా దేశవ్యాప్తంగా కార్మికులు పోరాడి ఆ చట్టాన్ని సాధించుకున్నారని అన్నారు . అప్పటి పోరాటంలో సిపిఎం పార్టీ ఎంపీలు అండగా నిలబడి, పార్లమెంట్లో ప్రభుత్వాన్ని గట్టిగా నిలదీసి, సంక్షేమ చట్టం అమలు చేయించడంలో కీలక పాత్ర పోషించారని ఆమె అన్నారు. ఆ చట్టం ఆధారంగా అన్ని రాష్ట్రాల్లో నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు అయ్యింది అని,సంక్షేమ పథకాలు అమలు చేయడానికి అవసరమైన నిధులు కోసం, భవన నిర్మాణ కార్మిక సంక్షేమ సెస్ చట్టం కూడా చేయబడిందన్నారు. ఈ చట్టాన్ని అనుసరించి, రాష్ట్రంలో పదిలక్షల నిర్మాణ వ్యయం దాటిన, ప్రతి భవన నిర్మాణ యజమాని నుండి ఒక శాతం చొప్పున వసూలు చేసిన సెస్ ,4298 కోట్ల రూపాయలు ఉన్నాయని, ఆ విషయాన్ని, స్వయంగా రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గారే శాసనమండలిలో తెలియజేశారు అన్నారు. ఇన్ని కోట్ల రూపాయలు ఉండికూడా,భ వన నిర్మాణ కార్మికులు సంక్షేమ పథకాలు ఎందుకు? అమలు చేయట్లేదు అని ఆమె ప్రశ్నించారు. ప్రభుత్వం నుండి ఒక్క రూపాయి కూడా కేటాయించాల్సిన అవసరం లేకుండానే సంక్షేమ బోర్డు ద్వారా సంక్షేమ పథకాలు అమలు చేయొచ్చని అన్నారు. మన రాష్ట్రంలో గత వైసిపి ప్రభుత్వం కార్మికులకు అమలవుతున్న సంక్షేమ పథకాలను నిలిపివేస్తూ మేమొ 1214న జారీ చేసిందని, దీంతో 2009 నుండి అమలు అవుతున్న సంక్షేమ పథకాలు ఆగిపోయాయని, నాటి నుండి నేటి వరకు ఒక్క కార్మికులకు కూడా సంక్షేమ పథకం అమలు జరగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో మెమో 12 14 రద్దు చేసి, పథకాలు అమలు చేయాలని కార్మికులు చేస్తున్న పోరాటాలకు ఆనాటి తెలుగుదేశం మరియు జనసేన పార్టీ నాయకులు మద్దతు తెలియజేస్తూ తన అధికారంలోకి వస్తే మెమో 12 14 రద్దు చేస్తామని, బిల్డింగ్ వర్కర్స్ వెల్ఫేర్ బోర్డును పునరుద్దిస్తామని, నోటిమాటగా చెప్పటమే కాకుండా, తమ ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన దాని ప్రకారం ఇచ్చిన హామీని అమలు చేయాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పెనుగంచిప్రోలు సిఐటియు మండల కార్యదర్శి, దారా నాగేశ్వరరావు, బిల్లింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు, వీర్ల నరసింహారావు, వీరౌవుతల తిరుపతిరావు పోడుగు గోపాలరావు,ఆంతటి శ్రీను, చింతమాల రమేష్,కురుదల తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

# పెడనలో భక్తిశ్రద్ధలతో గుడ్ ఫ్రైడే ప్రార్థనలు

**పెడన,ఏప్రిల్ 18 (వార్తాప్రభ) :** గుడ్ ఫ్రైడే సందర్భంగా పెడన పట్టణం మరియు పరిసర ప్రాంతాలలోని క్రైస్తవ సంఘాలు అత్యంత భక్తిశ్రద్ధలతో ప్రత్యేక ప్రార్థన కార్యక్రమాలు నిర్వహించాయి. కొంకేపూడి రోమన్ కతోలిక దేవాలయాలలో భక్తుల సమక్షంలో దివ్య పూజ బలి నిర్వహించగా, అనంతరం విచారణ గురువులు మాలాధారణ చేసిన భక్తులకు మాలలు విరమింపజేశారు. ఈ సందర్భంగా భక్తులు యేసుక్రీస్తు త్యాగాన్ని స్మరించుకుంటూ ఉపవాస ప్రార్థనలు నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని, శాంతి, స్నేహసౌభ్రాతృత్వం కోసం ప్రార్థించారు. భక్తుల నిబద్ధతను, క్రైస్తవ సంఘాల నిర్వహణను స్థానికులు ప్రశంసించారు. గుడ్ ఫ్రైడే అనేది యేసయ్య లోకరక్షణ కోసం చేసిన త్యాగాన్ని స్మరించే పవిత్ర దినమని దేవాలయ గురువులు పేర్కొన్నారు.



**భక్తులకు మజ్జిగ పంపిణీ చేసిన పరసా బ్రదర్స్....!**

గుడ్ ఫ్రైడే సందర్భంగా క్రైస్తవ సంఘస్తులు 40 రోజుల ఉపవాస ప్రార్థనలు ముగించుకుని, ఈ పవిత్ర రోజును ఎంతో భక్తిశ్రద్ధలతో ఆచరిస్తున్నారు. ఈ సందర్భంగా పెడన పట్టణానికి చెందిన నాని, జితేంద్ర, రవికుమార్లు దేవాలయాల వద్ద ఉపవాసులు, భక్తులకు మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా సేవ చేయడమే తమ ప్రధాన లక్ష్యమని, మానవత్వమే మతమని పేర్కొన్నారు. క్రైస్తవులు 40 రోజులుగా ఉపవాస ప్రార్థనల ద్వారా లోక శాంతి, జనహితాన్ని కోరుకుంటూ, నేడు గుడ్ ఫ్రైడే రోజున లోకరక్షకుడు యేసయ్య చేసిన త్యాగాన్ని స్మరించుకుంటున్నామని వారు తెలియజేశారు.

# కొవ్వూరు వారాహి అమ్మవారి ఆలయంలో సలాది వారి పాలెం ముహూర్తం




**కాకినాడ రూరల్, ఏప్రిల్ 18 (వార్తాప్రభ) :** మహా ప్రభ సలాది వారి పాలెం లో జరిగిన యదార్థ సంఘటన ఆధారంగా రూపుదిద్దుకుంటున్న సలాది వారి పాలెం సీనయ్య కథ ఐదు భాషల్లో చిత్రీకరించబోతున్న కాకినాడ కొవ్వూరు వారాహి మాత పుణ్యక్షేత్రంలో ముహూర్తం షార్ట్ పూజ శుక్రవారం ఉదయం 7 :52 నిమిషాలకు బిజెపి కాకినాడ జిల్లా అధ్యక్షులు బిక్కిన విశ్వేశ్వరరావు క్లాప్ కొట్టి ప్రారంభించారు. కాకినాడ ఎక్స్ డిప్యూటీ మేయర్ అరిగెల శ్రీనివాస రావు( బున్నీ)కెమెరా స్విచ్ ఆన్ చేశారు. జనసేన సీనియర్ నాయకులు కాకినాడ లారీ ఓనర్స్ యూనియన్ అసోసియేషన్ మాజీ ప్రెసిడెంట్ దుగ్గన నాగరాజు కొబ్బరికాయ కొట్టి ఆశీర్వదించగా, జనసేన పార్టీ సీనియర్ నాయకులు తూము చైతన్య కృష్ణ (బన్ను) ఏపీ ఫిలిం చాంబర్ ఆఫ్ కామర్స్ కాకినాడ కోఆర్డినేటర్ పిడిఎఫ్ ప్రసాద్ రెడ్డి బెట్టింగ్ గ్యాంగ్ ప్రొడ్యూసర్ పిట్ట మనిరాజుజెన్యూన్ స్టార్ లక్ష్మణ్ సినిమా పోస్టర్లు ఆవిష్కరించారు. అని సలాది వారి పాలెం సీనయ్య కథ సలాది క్రియేషన్స్ అధినేత ప్రొడ్యూసర్ సలాది శ్రీనివాస బాబు తెలియజేశారు . ఈ సినిమా డైరెక్టర్ సత్య సలాది మాట్లాడుతూ ఈ సినిమాను సీనియర్ మోస్ట్ టాలీవుడ్ బాలీవుడ్ హాలీవుడ్ టెక్నీషియన్స్ నటీనటులతో భారీ బడ్జెట్ చిత్రం ఐదు భాషల్లో చిత్రీకరించడం జరుగుతుంది తెలియజేశారు. డి పి ఓ వై వి. లక్ష్మీనారాయణ 30 ఇయర్స్ ఇండస్ట్రీ సీనియర్ మోస్ట్, సుమారు 1000 సినిమాలకు ఫోకస్ అసిస్టెంట్ గా, రెండు సినిమాలకు డి ఓ పి గా చేశారు. మ్యూజిక్ డైరెక్టర్ శివ కాకాని ఇందువదన, శ్రీను గాడు, చిరంజీవి ఫ్యాన్, అలకనంద ఇలా ఎన్నో సినిమాలకు వర్క్ చేసిన మంచి కంపోజర్ శివకాకాని, డాన్స్ కొరియోగ్రాఫర్ వల్లం కళాధర్ సీనియర్ మోస్ట్ కొరియోగ్రాఫర్ డాన్ నాగార్జున , శ్రీమన్నారాయణ బాలకృష్ణ , ప్యార్ మేన పడిపోయానే ఆది, సాయికుమార్ మూవీ ఫ్రేమ్ హనుమంతు, రియల్ స్టార్ శ్రీహరి మూవీ ఉమాపతి, హీరోయిన్ అవికా గోర్ మొదలగు సినిమాలకు పనిచేసిన వల్లం కళాధర్ మాస్టర్. ఫైట్ మాస్టర్ సీనియర్ మోస్ట్ సౌత్ ఇండియా ఫైట్ మాస్టర్ నందు మాస్టర్ చేసిన సినిమాలు ఆర్ డి ఎక్స్ లవ్, కల్కి, బిందాస్, శ్రీమన్నారాయణ, సముద్రుడు వంటి ఎన్నో సినిమాలకు పనిచేసిన సీనియర్ ఫైట్ మాస్టర్ నందు యాక్షన్ డైరెక్టర్.బాలీవుడ్ సీనియర్ మోస్ట్ యాక్షన్ డైరెక్టర్ తారాశర్మ జి అయినా సల్మాన్ ఖాన్, షారుక్ ఖాన్, గోవింద,మిథున్ చక్రవర్తి గ్రేట్ లెజెండరీ హీరోస్ తో తారా శర్మ మాస్టర్ జి వర్క్ చేశారు మరియు టాలీవుడ్, బాలీవుడ్ అండ్ హాలీవుడ్ ఫైట్ మాస్టర్ బి ఐ ఆర్ మాస్టర్లు ఇలా మంచి ఎక్స్పీరియన్స్ ఉన్నవారు. పి ఆర్ ఓ సీనియర్ మోస్ట్ జర్నలిస్ట్ ధీరజ్ అప్పాజీ , ఈ సినిమాలకు వర్క్ చేయడం జరుగుతుంది. ప్యాడింగ్ ఆర్టిస్ట్ సీనియర్ మోస్ట్ లెజెండరీ యాక్టర్స్ ఆలీ సార్, సుమన్ సార్ రఘు బాబు సార్ అండ్ షకలక శంకర్, సమీర్, సన జువ్వరపు సరోజి , తమిళ సీనియర్ నటి సరన్య మేడం, బాలీవుడ్ నుండి షషి శర్మ మేడం వందన శుక్లాజీ అండ్ ఫరుగ్ శ్విఖ్ సర్జీ, ముస్కాన్ స్మైలీ అండ్ ప్రభా యాదవ్, సాయి సమృద్ధి మేడం మొదలైన వారు ఈ ఆర్టిస్టులతో సలాది వారి పాలెం సినిమా చేయాలనుకుంటున్నాం, ఈ ప్రాసెస్ కో -ప్రొడ్యూసర్ వై వి. లక్ష్మీనారాయణచూసుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో బెట్టింగ్ గ్యాంగ్ కేరాఫ్ కాకినాడ సినిమా ప్రొడ్యూసర్ పిట్ట మణిరాజ్ బెట్టింగ్ గ్యాంగ్ హీరో జెన్యూన్ స్టార్ లక్ష్మణ్ పెద్దాపురం తెలుగుదేశం పార్టీ నాయకులు మామిడి ఈశ్వరరావు డాక్టర్ సలాది సూర్య కిరణ్ ఆర్టిస్ట్ నారా ప్రసాద్ పిఠాపురం బాబురావు పితాని శ్రీను కొప్పిశెట్టి లోవరాజు చుక్క వెంకటరమణ దొడ్డ త్రిమూర్తులు సలాది బుచ్చిరాజు సలాది రాజా సలాది చక్రి రామకృష్ణ సలాది రమేష్ సలాది వీరభద్రరావు నటీనటులు బంధుమిత్రులు శ్రేయోభిలాషులు పాల్గొన్నారు ఈ సినిమా హీరో హీరోయిన్లను నెక్ట్ ప్రెస్ మీట్ లో అనౌన్స్ చేస్తామని తెలియజేశారు.



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారథి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్న బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి దుళ్ళ హరిబాబు తదితరులు..
-విజయవాడ,ఏప్రిల్ 18 (వార్తాప్రభ) :



గృహనిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియచేసిన గుంటూరు జిల్లా పరిషత్తు చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ వీర్ల జ్యోతిబసు
-విజయవాడ,ఏప్రిల్ 18 (వార్తాప్రభ) :

## బీజేపీ విభజించు పాలించు విధానాన్ని వైసీపీ అమలు చేస్తుంది

● ప్రజలు నిర్మాణాత్మక రాజకీయాలు కోరుకుంటున్నారు ● ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ ప్రొఫెషనల్ హెడ్ వల్లూరు భార్గవ్




**విజయవాడ,ఏప్రిల్ 18 (వార్తాప్రభ) :** ప్రస్తుత సమాజంలో కొంతమంది పాడ్ కాస్ట్ పేరుతో ప్రైవేట్ చానల్స్ సోషల్ మీడియా వేదికగా యూట్యూబ్ ఛానల్స్ స్థాపించి వాస్తవాలనుండి ప్రజలను తప్పుదోవ పట్టించడం ఫ్యాషన్ గా మారిపోయిందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ ప్రొఫెషనల్స్ హెడ్ వల్లూరు భార్గవ్ ఒక ప్రకటనలో విమర్శించారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం తీసుకున్న వక్ఫ్ బోర్డు నిర్ణయాలపై కూడా సుప్రీంకోర్టు ఘాటుగా వ్యాఖ్యలు చేయడం దేశ ప్రజలందరూ గమనిస్తున్నారు అని తెలిపారు. బిజెపి విభజించు పాలించు విధానాన్ని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అమలు చేయడం దారుణం అన్నారు మతాలు కులాలు మధ్య విభేదాలు తీసుకురావడానికి తిరుమల తిరుపతి దేవస్థానానికి చెందిన గోసాలను వేదికగా చేసుకోవడం అన్యాయమన్నారు. ప్రజలు నిర్మాణాత్మక రాజకీయాలు కోరుకుంటున్నారని తెలిపారు. ఎన్నికల ఫలితాల వలన రాజకీయ పార్టీలు ప్రజలు తమకు ఇచ్చిన తీర్పును గౌరవించాలన్నారు. ఇటీవల ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు వైసిపికి ఇచ్చిన ఫలితాల వలన బుద్ధి రావాలనన్నారు. ప్రజల తీర్పుని రాజకీయ పార్టీలు గౌరవించాలంటే నిర్మాణాత్మక రాజకీయాలు మాత్రమే చేయాలన్నారు కాంగ్రెస్ పార్టీ విధానమే ప్రజల యొక్క గొంతుక అని ఆయన స్పష్టం చేశారు.

## రేపు పెడనలో ఆర్యవైశ్య సంస్థల ఆధ్వర్యంలో నూతన వధూవరుల పరిచయ వేదిక !



**పెడన,ఏప్రిల్ 18 (వార్తాప్రభ) :** పెడన పట్టణ ఆర్యవైశ్య స్వచ్ఛంద సేవా సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో పెడనలో రేపు ఆదివారం స్థానిక శ్రీ వాసవి ప్రార్ధన మందిరము నందు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు ఆర్యవైశ్య వధూవరుల పరిచయ వేదిక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని అఖిల భారత ఆర్యవైశ్యుల పరిరక్షణ సమితి వ్యవస్థాపకులు పెడన పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు డా. కొల్లూరి చిన్న తెలియజేశారు. పెడన పట్టణంలో తొలిసారి నిర్వహిస్తున్న ఆర్యవైశ్యుల వధూవరుల పరిచయ వేదిక కార్యక్రమాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల వారు వినియోగించుకోవచ్చని ఈ కార్యక్రమానికి ఏ విధమైన ఎంట్రీ ఫీజు లేదని డా. కొల్లూరి తెలియజేశారు. దూర ప్రాంతాల నుండి వచ్చి ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారికి ఉదయం కాఫీ టిఫిన్లు మధ్యాహ్నం భోజనములు ఏర్పాటు చేశామన్నారు డా. కొల్లూరి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ సేవా కార్యక్రమాల కమిటీ చైర్మన్ మామిడి వెంకట వరప్రసాదరావు కృష్ణాజిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు సన్నిధి నాగసాయి పాల్గొనుచున్న ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య వధూవరులు పాల్గొని తమ జీవిత భాగస్వామిని ఎంచుకోవాలని డా. కొల్లూరి పిలుపునిచ్చారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188